తా. ఈ శరీరం బుద్ధి హీనతచేఁ గలిగినదని తెలిసికొని పవన కుమారుని స్మరించెదను. అతను నాకు బలమును, బుద్ధిని, విద్యను ఒసంగుటయేగాక, కామాది వికారముల వలన గలిగిన క్లేశములను హరించుగాక!



## చౌ పా ఈ

1. జయహనుమాన జ్ఞానగుణ సాగర
జయకపీశ తిహులోక ఉజాగర

2. రామదూత అతులిత బలధామా
అంజనీపుత్ర పవనసుత నామా

3. మహావీర విక్రమ బజరంగీ
కుమతి నివార సుమతి కే సంగీ

4. కాంచనవరన విరాజ సువేసా
కానన కుండల కుంచిత కేశా



1. తా. జ్ఞానగుణ సాగరుడవైన ఓహనుమంతా! నీకు జయమగుగాక! త్రిలోకములను ప్రకాశింపజేయు ఓ కపీశా! నీకు జయమగుగాక!

2. తా. రామదూతా! సాటిలేని బలమునకు ఆటపట్టైనవాడా! అంజనీసుతా! పవన సుతుడను పేరుగలవాడా!

3. తా. మహావీరా! విక్రమస్వరూపా! వజ్రమువంటి శరీరము కలవాడా! చెడ్డబుద్ధిని పోగొట్టువాడా! మంచిబుద్ధిగల వారికి తోడ్పడువాడా!

4. తా. బంగారమువంటి శరీరచ్ఛాయ గలవాడా! మంచి వేషముతో నొప్పెడువాడా! చెవులకు కుండలములు ధరించినవాడా! జుట్టును ముడిపెట్టుకొనినవాడా!



5. హాథవజ్ర ఔ ధ్వజా విరాజై
కాంథే మూంజ జనేవూ ఛాజై

6. శంకరసువన కేసరీ నందన
తేజప్రతాప మహాజగవందన

7. విద్యావాన గుణీ అతి చాతుర
రామకాజ కరివేకో ఆతుర

8. ప్రభు చరిత్ర సునివేకో రసియా
రామ లఖన సీతా మన బసియా




5. తా. చేతిలో వజ్రమును, ధ్వజమును గల్గి విరాజిల్లు వాడా! స్కందమునందు ముంజను, జందెమును కల్గినవాడా!

6. తా. శంకరుని పుత్రుడా! (శివవీర్యమున బుట్టినవాడా) కేసరీ (అంజనిభర్త) తనయా! గొప్పతేజః ప్రతాపములు గలవాడా! సమస్త జగములచే నమస్కరింపబడువాడా!

7. తా. విద్యాంసుడా కల్యాణగుణా! చతురత్వము కలవాడా! రామకార్యమును నెరవేర్చుటకు ఆతురతపడువాడా!

8. తా. శ్రీరామప్రభు చరితములు విను రసికుడా! సీతారామ లక్ష్మణులను మనస్సున ధరించువాడా!



9. సూక్ష్మరూప ధరి సియహి దిఖావా
వికట రూప ధరి అసురసంహారే

10. భీమరూప ధరి అసుర సంహారే
రామచంద్ర కే కాజ సంవారే

11. లాయ సజీవన లఖన జియాయే
శ్రీ రఘువీర హరఖి ఉర లాయే

12. రఘుపతి కీన్హీ బహుత బడాయీ
కహా భరత సమ తుమ ప్రియభాయీ



9. తా. సూక్ష్మరూపమును ధరించి సీతకు గానబడితివి. వికటరూపమును ధరించి రాక్షసుల చంపితివి

10. తా. భయంకర రూపమును ధరించి అసురులను సంహరించితివి. రామచంద్రుని కార్యమును నెరవేర్చితివి.

11. తా. సంజీవి తీసుకొనివచ్చి లక్ష్మణుని బ్రతికించితివి. దానికి శ్రీరాముడు సంతసించి నిన్ను హృదయమున హత్తుకొనెను.

12. తా. శ్రీరామచంద్రమూర్తి నిన్ను గొప్పగా పొగడి "సోదరా! నీవు నాకు భరతునితో సమానమైనవాడ" వని పలికెను.



13. సహసవదన తుమ్హరో యశ గావై
అసకహి శ్రీపతి కంఠ లగావై

14. సనకాదిక బ్రహ్మాది మునీశా
నారద శారద సహిత అహీశా

15. యమ కుబేర దిగపాల జహాతే
కవి కోవిద కహి సకే కహాతే

16. తుమ ఉపకార సుగ్రీవ హి కీన్హా
రామ మిలాయ రాజపద దీన్హా



13. తా. వేయినోళ్ళ నీ యశమును గానము జేసి శ్రీరాముడు నిన్ను కౌగిలించుకొనెను.

14, 15 తా. సనకాది దేవర్షులు, బ్రహ్మాది దేవతలు, మునీశ్వరులు, నారదుడు, సరస్వతి ఆదిశేషుడు, యమకుబేరాది దిక్పాలకులు, కవులు, పండితులు మొదలైనవారు నీ యశోగానము నెంతని చేయగలుగుదురు!

16. తా. నీవు సుగ్రీవునకు ఉపకార మొనర్చితివి రామునితో నాతనికి సఖ్యము కావింపజేసి, రాజ్య సంపద నిప్పించితివి.



17. తుమ్హరో మంత్ర విభీషణ మానా
లంకేశ్వర భయే సబ జగ జానా

18. యుగ సహస్ర యోజన పర భానూ
లీల్యో తాహి మధుర ఫలజానూ

19. ప్రభు ముద్రికా మేలిముఖ మాహీ
జలధి లాంఘి గయే అచరజ నాహీ

20. దుర్గమ కాజ జగతకే జేతే
సుగమ అనుగ్రహ తుమ్హ రే తేతే



17. తా. నీ ఆలోచనలు విభీషణు డంగీకరించియే లంకకు రాజైన సంగతి లోకమంతకు తెలిసినదియే.

18. తా. రెండువేల ఆమడల దూరమున నున్న సూర్యుని మధుర ఫలముగా భావించి లీలగా గ్రహించితివి.

19. తా. శ్రీరామ ముద్రికను నోట నుంచుకొని సముద్రము దాటితివనుటలో నాశ్చర్య మేమున్నది?

20. తా, జగమునందు కష్టమగు కార్యమేది కలదో అది నీ అనుగ్రహము వలన సులభము కాగలదు.



21. రామ దులారే తుమ రఖవారే
హో తవ ఆజ్ఞా బిను -పైఠారే

22. సబ సుఖ లహై తుమ్హారీ శరనా
తుమ రక్షక కాహూకో డరనా

23. ఆపన తేజ తుమ్హరో ఆపై
తీనో లోక హాంక తే కాంపై

24. భూత పిశాచ నికట నహీ ఆవై
మహావీర జబ నామ సునావై



21. తా. నీవు రామ ద్వారమును గాచువాడవు నీ యాజ్ఞలేక లోనికి వెళ్ళుటకు వీలులేదు.

22. తా. నిన్ను శరణువేడిన సమస్త సుఖములునూ, లభించగలవు. నీవు రక్షకుడుగా నుండగా ఎవరికీ భయపడవలసిన పనిలేదు.

23. తా. నీ తేజమును సంబాళించుకొనువాడవు నీవే. నీవు ఒక్క కేక వేసినచో మూడు లోకములు ఒణికిపోవును.

24. తా. మహావీరా ! నీ నామమును విన్నచో భూత ప్రేత పిశాచములు దగ్గరకు రాజాలవు.



25. నాసై రోగ హరై సబ పీరా
జపత నిరంతర హనుమత వీరా

26. సంకటసే హనుమాన ఛుడావై
మన క్రమ వచన ధ్యాన జో లావై

27. సబ పర రామ తపస్వీ రాజా
తినకే కాజ సకల తుమ సాజా

28. ఔర మనోరథ జో కోయి లావై
సోఇ అమిత జీవన ఫల పావై



25. తా. నిరంతరము వీరహనుమానుని జపించినచో సమస్త రోగములు, సమస్త పీడలు తొలగును.

26. తా. మనోవాక్కాయములచే నెవడు హనుమంతుని ధ్యానించునో, వాని నతడు సమస్త సంకటముల నుండి బయట పడవేయును.

27. తా. రాముడు రాజులందరకు మకుటము వంటివాడు. తాపసులందరకు ప్రభువు. ఆయన కార్యము లన్నింటినీ నీవు చక్కగా నవరించుదువు.

28. తా. ఎవరే యే మనోరథము కలిగియున్ననూ వారికి జీవన ఫలిత మమితముగ లభించును.



29. చారోయుగ పరతాప తుమ్హారా
హై పరసిద్ధ జగత ఉజియారా

30. సాధు సంతకే తుమ రఖవారే
అసుర నికందన రామ దులారే

31. అష్టసిద్ధి నౌనిధి కే దాతా
అసవర దీన్హ జానకీ మాతా

32. రామ రసాయన తుమ్హ రే పాసా
సాదర తుమ రఘుపతికే దాసా



29. తా. నీ ప్రతాపము నాలుగు యుగములలోను గల దనుట ప్రసిద్ధము. దానిచే జగత్తు ఉజ్జ్వలమైనది.

30. తా. సాధు సజ్జనులను నీవు రక్షించుచుందువు. అసురులను జంపి రామునకు ప్రియుడవైతివి.

31. తా. అష్టసిద్ధులను, నవనిధులను నొసంగు వాడవగుద వను వరమును నీకు జానకీదేవి యొసంగెను.

32. తా. రామ రసాయనము నీయొద్ద గలదు. నీవు రామచంద్రునకు శ్రద్ధాళుడవైన దాసుడవు.




33. తుమ్హ రే భజన రామకోపావై
జన్మ జన్మకే దుఃఖ బిసరావై

34. అంతకాల రఘుపతిపుర జాయీ
జహాఁజన్మ హరిభక్త కహాయీ

35. ఔర దేవతా చిత్త న ధరయీ
హనుమత సేయి సర్వసుఖ కరయీ

36. సంకట కటై మిటై సబ పీరా
జో సుమిరై హనుమత బలవీరా



33. తా. నిన్ను ప్రార్థించిన శ్రీరాముడు సంతసించును. జన్మాంతర దుఃఖములు నశించును.

34. తా. ఎచ్చట జన్మించిననూ హరి భక్తులని పిలువబడుచు అంత్యకాలమున శ్రీరాముని పురమునకు బోవుదురు.

35. తా. ఇంకొకదేవతను చిత్తమున స్మరింపక హనుమంతుని సేవించిన సర్వసుఖముల నాతఁడొసగూర్చును.

36. తా. బలవీరుడు హనుమంతునితలంచిన సంకటములు తొలఁగును. పీడలు పోవును. కష్టములు నశించును. ఓ మంఁగళరూపా! వాయుపుత్రా ! శ్రీ సీతారామ లక్ష్మణ సహితుడవై సమస్త సేవలతో నీవు నా హృదయమున వసియింపుము.



37. జైజైజై హనుమాన గోసాయీ
కృపా కరో గురుదేవ కీ నాయీ

38. జో శతవార పాఠ కర జోయీ
చూటహి బంది మహాసుఖ హోయీ

39. జో యహ పఢై హనుమాన చాలీసా
హోయ సిద్ధి సాఖీ గౌరీసా

40. తులసీదాస సదా హరిచేరా
కీ జై నాథ హృదయ మహడేరా॥



37. తా. హనుమత్ప్రభువునకు జేజేలు. శ్రీ గురు దేవునివలె కృప జూపుము.

38. తా. దీనిని నూరుసార్లు ఎవరు పఠనము చేయుదురో వారికి బంధములు వీడి సుఖములు కలుగును.

39. తా. హనుమాన్ చాలీసా యను నీ స్తోత్రము నెవరు పఠించెదరో వారికి పార్వతీ పరమేశ్వరుల సాక్షిగా సిద్ధి కలుగును.

40. తా. తులసీదాసు ఎల్లప్పుడూ హరిదాసే, ఓ నాథా ! నీవు నా హృదయములో నుండుము.

దోహా

పవనతనయ సంకట హరన
మంగళ మూరతి రూప
రామ లఖన సీతా సహిత
హృదయ బసహు సురభూప

-తులసీదాసు

హనుమాన్ చాలీసా సంపూర్ణము

# హనుమాన్‌జీకి హారతి

ఆరతికి జై హనుమాన్ లలాకీ
దుష్టదలన రఘునాథ కలాకీ
జాకే బలసే గిరివర కాంపై
రోగ దోష జాకే నికట న ఝూంపై 1
అంజని పుత్ర మహా బలదాయీ
సంతనకే ప్రభు సదా సహాయీ 2
దే బీరా రఘునాథ పఠాయే
లంకా జారి రియానుధిలాయే 3
లంకా సోకాట్ సముద్ర-సీ ఖాయీ
జాత పవనసుత బారన లాయీ 4
లంకా జారీ అసుర సంహారే
రామజీ సియాకే కాజ సంవారే 5
లక్ష్మణ మూర్ఛిత వడే వకారే
ఆని సజీవన ప్రాణ ఉబారే 6
పైఠి పతాల తోరి జమకారే
అహి రావణకీ భుజా ఉఠారే 7
బాయేంభుజా అసురదల మారే
దహినే భుజా సంకటజనతారే 8
సుర నర ముని ఆరతీ ఉతారే
జైజైజై హనుమాన ఉచారే 9
కంచన ధార కపూర్ లౌభాయీ
ఆరతి కరత అంజనీ మాయీ 10
జో హనుమానేకి ఆరతి గావై
బసి వైకుంఠ అమర్‌పద పావై 11

# హానుమత్తత్త్వము

*( శ్రీ ద్వారాకా శారదా పీఠాధీశులు)*

శ్లో॥ ఉల్లంఘ్య సింధో స్సలిలం సలీలం
యః శోకవహ్నిం జనకాత్మజాయాః
ఆదాయ తేనైవ దదాహ లంకాం
నమామి తం ప్రాంజలి రాంజనేయం॥

మనసనాతన ధర్మమునందు అనేకములైన ఉపాస్య దేవతలున్నారు. స్మార్తోపాసనయందు పంచదేవోపాసన ప్రసిద్ధమైనది. కాని, ఈ ఉపాస్య దేవత లందరిలోను సాకార బ్రహ్మచర్యరూపాన్ని గురించి వివరించాలంటే హనుమంతుడు మాత్రమే అగ్రాసనా న్నలంకరించదగిన వాడు. సమ్యగ్బ్రహ్మ చర్యపాలన, శత్రునిగ్రహము, కామవిజయం, కార్యసిద్ధి మున్నగు విషయములదృష్ట్యా రుద్రావతారమూర్తియగు హనుమంతుడు అత్యధిక ప్రసిద్ధిచెందెను. ఉపాసనాపద్ధతిని గ్రహించాలంటే రామాయణాంతర్గత శ్రీ హనుమచ్చరిత్రావ లోకనము పరమావశ్యకము దాస్య భక్తికి హనుమంతుడు మాత్రమే ప్రముఖమైన ఉదాహరణ

శ్లో॥ శ్రీవిష్ణుః శ్రవణేపరీక్షి దభవద్వైయాసకిః కీర్తనే
ప్రహ్లాదఃస్మరణే తదంఘ్రిభజనేలక్ష్మీ పృథుఃపూజనే
అక్రూరత్వభివందనే కపిపతిర్దాస్యేత సఖ్యేఽర్జునః
సర్వస్వాత్మనివేదనేబలి రభూత్కృష్ణాప్తితేషాంపరం॥

హనుమంతుడు తాను వానరుడై దాస్యభక్తిప్రభావముతో రామదాసుడై కూడ దేవత కాగలిగినాడు. ఇట్టి స్థితిని ఏ కపీ

పొందలేకపోయాడు. హనుమంతుని ఆజన్మబ్రహ్మచర్య పాలనాధర్మము సర్వదా అద్వితీయమైనది. ఇట్టి శ్రేష్ఠోదాహరణ సృష్టియందు మరెందునూ కానరాదు. అష్టాంగ బ్రహ్మచర్యము విషయములో శాస్త్రవర్ణన లభిస్తుంది. కాని, యోగ వేదాంగాది స్వాధ్యాయము ద్వారా దివ్యజ్ఞానాభ్యాసాలుకూడ అవసరమై యున్నవి. జన్మాంతరీయస్థితి కూడ చూడబడుచున్నది. ఈ దృష్ట్యా సర్వస్వ సాధనాసంపన్నుడూ, రుద్రమూర్తియగు హనుమంతుడు ఆజన్మ బ్రహ్మచర్య పరిపాలన ద్వారా అపరిమిత శక్తిశాలియై శ్రీరామగాథను అమర మొనర్చినాడు.

అయిననూ హనుమదుపాసన ఉగ్రమని చెప్పబడు చున్నది. కావున, సాధకుడు తత్సంబంధమగు అభిచార (మారణ, మోహన) ఉపాసనలు చేయరాదు. ఆ మహనీయునకు సాదర ప్రణామము లందజేయుచు ముగించుచున్నాము.

శ్లో॥ *మనోజవం మారుతతుల్య వేగం జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠం*
*వాతాత్మజం వానరయూథ ముఖ్యం శ్రీరామదూతం శిరసా నమామి॥*

శ్లో॥ **బుద్ధిర్బలం యశోధైర్యం నిర్భయత్వ మరోగతా**
**సుదార్ఢ్యం వాక్పటుత్వం చ హనుమత్స్మరణా ద్భవేత్॥**
*(ఆనందరామాయణం)*

భగవదవతారమూర్తియైన హనుమంతుని ఉపాసించు టకు కొన్ని సంప్రదాయ పద్ధతులున్నాయి. తదనుసారం శ్రద్ధాభక్తి విశ్వాసములతో ఆరాధింపగల్గిననాడు, అష్టసిద్ధులతో బాటు ఆత్మోద్ధరణ కూడ జరుగుతుంది. శ్రీరామభక్త హనుమన్మందిరములు లేని గ్రామములు మన భారతదేశమునందు లేవనియే చెప్పాలి. అపార దయా సముద్రుడైన హనుమంతుని స్మరించి, ఆరాధించి మీ రందరూ కృతకృత్యులగుదురుగాక! (శ్రీ శృంగేరీ పీఠాధీశ్వరులు)

# మహాబలశాలి హనుమంతుడు

(శ్రీ పూరీ గోవర్ధన పీఠాధీశ్వరులు)

అంజనీపుత్రుడు.పవనసుతుడు, రుద్రావతారమూర్తి, కేసరీ నందనుడు, సాధు శిరోమణి, కపి శిరోమణి, భక్త శిరోమణి, పాపనాశకరుడు అని అనేక నామములచే ప్రసిద్ధి చెందిన హనుమంతుని గూర్చి 'ఇందరికి ఇతడు ఎలా పుత్రుడు కాగలిగా'డనే సందేహం కలుగుతుంది. కాని, వాస్తవాన్ని విమర్శించి అర్థం చేసుకోగలిగిననాడు అన్నింటికీ చక్కని సమాధానము లభిస్తుంది. రుద్రావతారుడు కావడంచేత శంకర నందనుడైనాడు. 'ఆత్మావై జాయతే పుత్రః' అను శాస్త్ర వచనానుసారము వానర రాజగు కేసరికి ఔరసపుత్రు డగుటచే 'కేసరీనందను' డనడం సుసంగతము. 'పుంజికస్థల' అనే అప్సరస శాపగ్రస్థయై కామరూపము గల దివ్యాతిదివ్య వస్త్రాభిభూషితయై పర్వతముమీద విహరించుచున్నది. వాయుదేవుడు ఆమెవైపు పురోగమించాడు. ఆమె వెంటనే 'పతివ్రతనగు నన్ను స్పృశించి తన సర్వనాశనాన్ని కోరు వాడెవడు?' అని గద్దిస్తూ పలికెను. అంతట సర్వప్రాణ స్వరూపుడగు వాయుదేవుడు బదులుగా " దేవీ అటువంటిదేమీ లేదు. అనంతకోటి బ్రహ్మాండనాయకుడు, అనాథనాథుడు, కరుణా వరుణాలయుడు, నిర్గుణనిరాకారుడూ అయిన భగవానుడు భూభార హరణార్థం మానవరూపమున అవతరింపనున్నాడు. ఆ పరమాత్మ సేవకై నేను నీ గర్భము నుండి పుత్రరూపమున అవతరించదలచాను. దయతో నన్ను క్షమింతువుగాక" అన్నాడు. అంతే, పవనసుత-అంజనీపుత్ర అను నామాలు హనుమంతుడికి విఖ్యాతమైనాయి.

ఈ విషయ సర్వస్వాన్నీ విశ్వసించలేనివారికి కూడ హనుమద్రూపమునందు అనన్య సామాన్యమైన వ్యక్తిత్వము గోచరమౌతుంది. పదునాలుగు లోకాలనూ జయించిన రావణునివంటి జగజ్జెట్టియొక్క నగరమందు ఏకాకిగా నిర్భయముగా ప్రవేశించి, వాని ఎదుట నిలచి, తన ప్రభువునకు జయజయరావములు

పలుకుతూ "రావణా! సావధానుడవై యుందువుగాక! న న్నెదుర్కొనవలయునని నీవుచేయు ప్రయత్నము నీ సర్వనాశనానికే దారితీస్తుంది. మహా బలపరాక్రమశాలురైన రామలక్ష్మణులకు నేను సేవకుడను. అజేయ బలపరాక్రమశాలీ, వానరరాజూ అయిన సుగ్రీవుడు తన సేనా పరివారములతో వారిని సేవించుచున్నాడు. ఈ విశాల ప్రపంచమునందు ఎంతటి కఠినమైన కార్యమునైనా సాధించడమునందు ఈషణ్మాత్ర క్లేశాన్నీ పొందని శ్రీరామదూతను. మహేంద్రుని వజ్రాఘాతము కూడా నా దేహమును స్పృశించి వ్యర్థమైనది. ఈ ప్రపంచమంతా నా కెదురు నిలచిననూ దానిని నాశనముచేసి తీరుతాను. వాయునందనుడను కావడం వలన నేను కూడ అంతటి బలశాలిననియే తెలిసికొను" మనెను.

"వానరా! ఇది రావణుని లంక అనే విషయాన్ని విస్మరించి ప్రగల్భాలు పల్కుతున్నావు. దేవ దానవ మానవులందరూ ఎవరి నామము విన్నంతమాత్రాన భయకంపితులగుదురో అట్టి రావణ చక్రవర్తిముందా నీ వాగాడంబరం?" అనగా "ఏకమాత్ర రావణుడొక లెక్కానాకు? వేలాది రావణులు కలసివచ్చినా నా ముందు నిలువ జాలరు" అని సమాధాన మిచ్చాడు హనుమ. "రావణునివద్ద అనేకమైన శస్త్రాస్త్రములున్నవి. "వాటిని వర్ణింపజాల"మని వారు పలుకగా, "మీ ఆయుధములన్నీ భూమియందే ఉంటాయి. నేను పర్వతాలతోనూ, మహావృక్షాలతోనూ ప్రహరణ నారంభించితే ఈ సృష్టియే తలక్రిందులైపోతుంది. మీరు చేయగలిగింది చేయండి. నేను ఇచ్చటకు వచ్చిన పనియగు జానకీ సందర్శనము గావించి, మీరు చూస్తుండగనే ఈ లంకను నాశనం చేసి మరలిపోతుంటే, మీరంతా చేతులు నలుపు కుంటూ పశ్చాత్తాపము చెంది తీరుతారు" అని ప్రకటించడమే కాకుండా - మహా బలశాలి యగు హనుమంతుడు బుద్ధిబల, బాహుశక్తులతో తన ప్రతిజ్ఞ లన్నింటినీ పూర్తి చేశాడు. "సంకట సమయములందు ప్రతి వ్యక్తియందును హనుమద్భావన, కార్యక్షమత్వములు జాగృతమగునుగాక!" అని, విమలాంబా చంద్రమౌళీశ్వరులను ప్రార్థించుచున్నాను.

# వర్తమానకాలమందు హనుమదుపాసనావశ్యకత

(శ్రీ బదరీ పీఠాధీశ్వరులు)

నేటి భారతదేశంలో అర్థకామాలపై ధర్మశాసనం లేక పోవడంచేత అమర్యాదియై ఏషణులు పల్లవించి, పుష్పించి ఫలిస్తున్నాయి. బాల, వృద్ధ, స్త్రీ, పురుష భేదరహితముగా కామాచార, అభక్ష భక్షణాదిగాగల ప్రవృత్తులలో చిక్కుకుని విమోహితులై వ్యక్తి - సామాజిక - రాష్ట్ర - దేశాల విషయము లందు భ్రష్ఠులగుచున్నారు. ఒకవేళ ఎచ్చటనైనా న్యూనాధిక రూపమునందు ధార్మికత్వముగానీ, ఆధ్యాత్మ చింతన కానీ ఉంటే అక్కడకూడ వాటి ఆవరణలో దంభ, పాషండాది దుష్టవృత్తులు పనిచేయుచున్నవి. ఈ విషయ విమోహక దుస్థితిలో హనుమ దుపాసన పరమావశ్యకమైయున్నది. అతని చరిత్రవలన మనకు బ్రహ్మచర్యవ్రతపాలన, శీలరక్షణ, బలబుద్ధుల వికాసము, శ్రీరామునియందు అభిమాన రహితమైన దాస్యభావము మున్నగు మహత్తర గుణోపదేశములు లభించును.

"దేవోభూత్వా దేవంయజేత్" అనునది ఉపాసనా ముఖ్య సిద్ధాంతము. ఉప = సమీపము, ఆసన = ఉండుట (సమీప మందుండుట) అని అర్థము. ఏ ఉపాసనద్వారా ఇష్టదేవతయందలి గుణరూపశక్తులందు సామీప్యసంబంధం ఏర్పడుతుందో, సాకారత్వ మేర్పడుతుందో, అదియే ఉపాసనా తాత్పర్యోద్దేశ్యమైయున్నది.

నేటి ఈ విషమస్థితిలో మానవమాత్రులకు విశేషించి బాలురకు, యువకులకు హనుమ దుపాసన అత్యంతా వశ్యకమైనది. బుద్ధి, వీర, బలాదులను ప్రసాదించి హనుమంతుడు తన భక్తులను సంరక్షిస్తూ ఉంటాడు. భూత ప్రేత రాక్షసాదులు ఆ మహాత్ముని నామోచ్చరణ

మాత్రముచేతనే పారిపోతాయి. స్మరణమాత్రముచేతనే అనేకరోగాలు శాంతిస్తాయి. మానసిక దౌర్బల్య సంఘర్షణలలో ఆ స్వామి సహకారం లభిస్తుంది. ఆయన సహకారము వలననే శ్రీ తులసీదాస మహాకవికి శ్రీరామదర్శన మహద్భాగ్యం లభించింది. నేడు కూడ చాలమంది భక్తులకు ఆ మహనీయునీ అనుగ్రహప్రసాదం లభిస్తూనేయుంది. కావున,హనుమత్కృపను సంపాదించుట కొరకు శాస్త్రప్రతిపాదిత ఉపాసనా పద్ధతులు గలవు. వాటి ననుసరించి ఉపాసనలో సంలగ్నులు కాగలిగిన వాడు, అనేక లౌకికసిద్ధులు లభిస్తాయి. దేశ ఔన్నత్యానికి అనేక కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. కాని ఆధ్యాత్మిక రంగంలో జరుగవలసినంత కృషి జరగడములేదు./ తత్ఫలితంగా భౌతికసమృద్ధి మానవునికి వరదానముగా కాక అధిశాపముగా నున్నది. ఇట్టిస్థితిలో దేశమునకు కావలసిన ఆదర్శము మనకు హనుమచ్చరిత్రయందు లభ్యమగుచున్నది. భగవత్తత్త్వ విజ్ఞానమునకు, భక్తిసేవలకు, హనుమంతుడు మనకు ఉజ్జ్వలమగు ఉదాహరణము. మహోత్తమ భావాలతో భగవదనురక్తి - సేవలకు, వ్యక్తిత్వ పూర్ణవికాసాలకు ఉదాహరణలు హనుమచ్చరిత్రయందే లభిస్తాయి.

హనుమంతుడు బాలబ్రహ్మచారి. ఆ మహనీయుని ధ్యానబ్రహ్మచర్యానుష్ఠానము వలన నిర్మలాంతఃకరణమునందు సమగ్రమగు భక్తికలుగుతుంది. హనుమచ్చరిత్రలో శక్తిసంచయ - సదుపయోగములు, భగవద్భక్తి , నిరహంకారము మున్నగునవి సంపూర్ణముగా యుండుటవలన అతనిని ఆరాధించడము వలన - ఆ సద్గుణములన్నీ సాధకులూ, భక్తులూ అయిన యువకులకూ, బాలురకూ కూడా లభించును.

## సదా రక్షకుడు హనుమంతుడు

శ్లో॥ యదివా త్రిద శేశానాం న దృష్ట్యాస్కృత శ్రమః
బద్ధ్వా రాక్షసరాజా మానయిష్యామి రావణ॥

తా॥ "స్వర్గంలో కూడ సీతాదేవి లభించనిచో నేను త్రైలోక్యవిజేత అయిన రాక్షసరాజగు రావణాసురునే బంధించి తీసుకువస్తా" నని, శ్రీరామ భక్తుడగు హనుమంతుని సత్యోక్తి.

అందువలననే శ్రీరామచంద్రుడు హనుమంతుని యశస్సును గానం చేస్తూ-'యుద్ధమందు మారుతి చూపిన పరాక్రమాన్ని యమేంద్రోపేంద్రకుబేరాది లోకపాలుర యందు కూడ జూడజాలము' అనెను.

శ్లో॥ న కాలస్య న శక్రస్య న విష్ణో ర్విత్తపస్యచ
కర్మానితాని శ్రూయంతే యానియుద్ధే హనూమతః॥

హనుమంతునివలె పరాక్రమశాలియై నిష్కాముడైన వాడే ధర్మాన్ని రక్షించగలడు. సమర్పణ, త్యాగం, కర్తవ్య పూర్తియందు నిష్ఠలేనివాడు-సత్యమగు సేవకుడుగాగాని, ధర్మరక్షకుడుగా గానీ కాజాలడు. ఆసక్తిరహితమైన కర్మ సాధనను గీతాచార్యులు సిద్ధి సోపానముగ వ్యక్తపరచెను. హనుమంతునివంటి నిష్కామ పరాక్రమ వంతుడుగు సేవకుడు లేనిచో శ్రీరామచంద్రుని సత్పక్షమునకు విజయలక్ష్మి లభించి యుండెడిదికాదు. యుద్ధకాండమందు జాంబవంతుడు "హనుమంతుడు జీవించియున్నచో మనమందరము

లేకపోయిననూ శ్రీరామచంద్రునకు విజయము నిశ్చయముగ లభించి తీరుతుంది" అంటాడు. ఆ మాట వాస్తవమేగదా! సేవకునకు నిష్కామభావమే కాకుండా సత్య, బ్రహ్మ చర్యము లత్యంత ఆవశ్యకములై యున్నవి. శారీరక సప్తధాతుసారమగు శుక్రనామకధాతువును సంరక్షించుటయే బ్రహ్మచర్యమునకు అర్థము. సత్యమనగా మనోవాక్కర్మల ఏకత్వము. ఈ రెండింటికినీ ఆదర్శమూర్తి హనుమంతుడు. అతని శరీరము అఖండ బ్రహ్మచర్యమునకు ప్రసిద్ధి నొందినది. ఆ ఈ కారణము వలననే ఆయన వజ్రాంగుడని పిలువబడ్డాడు. ఆయన బలపరాక్రమాలకు హద్దులు లేవు. సత్యమునకు హనుమచ్చరిత్ర అద్వితీయమైనది. వాక్కుచేత అతడు శ్రీరామచంద్రునకు వందన మందజేస్తూ అతనిని హృదయమం దారాధిస్తున్నాడు కూడ.

శ్రీరామభక్తి, సద్గుణముల కారణంగానే హనుమంతుని స్మరణ మమోఘమై, ఫల ప్రదమైనది. లౌకికసమస్య లెదురైనపుడు కార్యసాధనకు భక్తులు శ్రీరామసమేతుడైన హనుమత్స్మరణ చేయవలెను. భక్తజనవశంకరుడగు హనుమంతుడు తన సేవకుని అభీష్టమును సర్వదా నెరవేర్చుటకు సంసిద్ధుడగు చుండును. రామరహస్యోపనిషత్తునం దతడిలా అన్నాడు -

**శ్లో॥ "లౌకికే సమనుప్రాప్తే మాం స్మరే ద్రామసేవకం"**

## శ్రీ రామనామ రసికుడు హనుమంతుడు

హనుమంతుడు తన విశేషకాలాన్ని రామనామ సంకీర్తనయందే లగ్నం చేస్తాడు. నామసంకీర్తనమాత్రంచేతనే ప్రేమోన్మత్తు డౌతుంటాడు. అతని నేత్ర కమలాల నుండి ప్రేమాశ్రువులు జలజల రాలుతుంటాయి. సుదీప్త రూపంలో అతని శరీరము రోమాంచితమౌతుంది. శ్రీహనుమత్సంహితోక్త నిమ్నలిఖిత శ్లోకము లందు, హనుమంతుడు తన రసనేంద్రియమున కీ విధముగా ఆదేశించినాడు -

**శ్లో॥ "హే జిహ్వే జానకీజానే ర్నామం మాధుర్య మండితం**
**భజస్వ సతతం ప్రేమ్నా చ ద్వాంఛాసహితం స్వతం॥**
**జిహ్వే శ్రీరామ సంస్మరణే విలంబం కురుషేలాపేకథం**
**పృథాయాసాది తే కించి ద్వినా శ్రీరామసుందరం॥**

**శ్లో॥ ఆసీనోవా శయనోవా త్విష్ఠన్వా యత్రకుత్రవా**
**శ్రీరామనామ సంస్మృత్య యాతితస్మరణం పదం 11**

తా॥ ఓ రసనేంద్రియమా! నీవు శుభములు కోరుచున్న యెడల శ్రీ జానకీపతియొక్క మధురాతి మధుర శ్రీరామ నామమును సతతమును ప్రేమపురస్సరముగా స్మరించు చుండుము. ఓ రసనేంద్రియమా! రామనామోచ్చారణకై ఎందులకు ఆలసించు చున్నావు? మధుర మనోహర శ్రీరామ నామోచ్చారణ రహితముగ క్షణకాలముకూడ వ్యర్థము చేయరాదు. పరున్నా, నిలబడియున్నా, ఏ దశయందైనా శ్రీరామ నామస్మరణ చేయువాడు పరమపదాన్ని పొందుతాను.

శ్రీరామ నామమును హనుమంతుడు తన జీవన సర్వస్వముగ భావించాడు.

**శ్లో॥ కేవలం రామనామైవ సదా మ జ్జీవనంమునే**
**సత్యం వదామి సర్వస్వం ఇదమేకం సదా మమ॥**

"మునీ! ఏకమాత్రమైన శ్రీరామనామమే నా జీవనము. సదా శ్రీరామనామమే నాకు ఏకమాత్ర మైన సర్వస్వమై యున్నది". హనుమంతుడు విశ్వసనీయుమగు తన హృదయమందు రామనామమునే పరమతత్వముగ స్వీకరించెను. ఇతరేతరములైన సాధనములు అతని దృష్టిలో అత్యల్పములు. ఆదినారాయణమందలి సేతుబంధన ప్రకరణమందు హనుమంతుడు నలనీలురకు శ్రీరామ నామము నుపదేశించుచు....

**శ్లో॥ ఏకతః సకలామంత్రా ఏకతో జ్ఞానకోటయః**
**ఏకతో రామనామస్యా దదపిశ్యా న్నవైసమం**
**దేశకాల క్రియాజ్ఞానా దనపే క్ష్యః స్వరూపతః**
**అనంతకోటిఫలదో రామమంత్రో జగత్పతేః॥**

త్రానుయందలి ఒక సిబ్బెయందు నమస్త మహా మంత్రములనూ, అనంతకోటి జ్ఞానధ్యానాది సాధనా ఫలములనూ వుంచి - రెండవదానియందు కేవల శ్రీరామ నామమును మాత్రముంచినచో అవన్నీ కలసియు దీనితో సరితూగవు. శ్రీరామ నామారాధనయందు దేశకాలాది పవిత్రతలు అనుష్ఠానాది క్రియలు, జ్ఞానాదులు అవసరములేదు. శ్రీరామనామ మంత్రోచ్చారణ మాత్రము చేతనే అనంతకోటి ఫలములు లభించును.

శ్రీరామనామ భజనమందలి విలక్షణమే మన 'తుమిరి పవనసుత పావననామ, అపనేబసకరి రాకేవు రామో'.

సర్వతంత్ర స్వతంత్రుడూ సర్వేశ్వరుడూనై పరమ ప్రభువును కూడ స్వవశము చేసికొనగల శ్రీరామనామ కీర్తనతో సమమైన అన్యసాధన మరేమి గలదు?

స్నేహపూర్వకముగ శ్రీరామనామమును జపించువారి ఎడల హనుమంతుడు ప్రసన్నత గలిగియుండును. అట్టి వారికి తాను కల్పవృక్షమై సమస్త మనోరథములను సఫల మొనర్చును.

శ్లో॥ యే జపంతి సదాస్నేహా న్నామం మాంగల్య కారణం
శ్రీమతో రామచంద్రస్య కృపాళో మమ స్వామినః
తేషా మర్థే సదా విప్ర ప్రదాతాహం ప్రయత్నతః
దదామి వాంఛితంనిత్యం సర్వదా సౌఖ్యముత్తమం॥

విప్రవర్యా! నా స్వామియు, దయాసాగరుడు, శ్రీమంతుడు నైన శ్రీరామచంద్రుని మంగళకర నామమును ఏమానవులు సదా ప్రేమపూర్వకముగ జపింతురో వారి సమస్తమైన కోరికలను నేను అనుక్షణము ప్రయత్నపూర్వకముగ నెరవేర్చుచు, ఉత్తమ సుఖములను ప్రసాదింతును.

ఈ రీతిగ హనుమంతుడు నామకీర్తనయందు సదా జాగరూకుడై యుండును. కీర్తన ప్రియులందరినీ సదా రక్షించుచు అతడు సహకరించుచుండును.

## "హనుమచ్చరిత్రపై సింహావలోకనం"

ధర్మమే ప్రాణ స్వరూపంగా గల భారతావని యందు హనుమంతుని చిన్న లేక పెద్ద దేవాలయము గాని, మందిరముగాని, విగ్రహము గాని లేని నగరము కానీ, గ్రామముకానీ, జనపదముగానీ లేవు. వ్యాయామ కళాశాల యందు కూడ విగ్రహాలు లేనిచోట కనీసం హనుమంతుని మట్టిబొమ్మనైనా పెట్టుకొని పూజించుచున్నారు. తను మనః ప్రాణాలలో అననేల! వీర హనుమ త్ర్పభావములేని ప్రదేశము ఈ భారతావనియందే లేదని చెప్పవచ్చును. మనకు శక్తినీ, భక్తినీ, సమర్పణనూ, నిష్కపట సేవనూ, త్యాగ బలి దాన భావాదులను అతడు సదా ప్రసాదిస్తూనే యుంటాడు. పరమ ఆదర్శమూర్తి యగు పవన తనయుని గాథ జ్యోతిర్మయ స్తంభసదృశంగా మనకు కళ్యాణమార్గాన్ని, నిశ్చితమగు దిశను నిర్దేశిస్తూంటుంది. శ్రీ సీతారాముల అనన్యభక్తుడైన హనుమంతుడు అఖండ బ్రహ్మచర్య

వ్రత పాలకుడు. వీరత్వ, శూరత్వ, బుద్ధిత్వ, దక్షత్వాది సద్గుణములకు అతడు నిధి. వజ్రాంగుడు, అత్యంత శక్తిసంపన్నుడు, పరమ పరాక్రమధీశాలి, శాస్త్రపారంగత విద్వాంసుడు, పరమనీతిజ్ఞుడు, సరళస్వరూపుడు, జీవిత సర్వస్వాన్నీ రామాంకిత మొనర్చినవాడు. అతని రోమ రోమమును రామమయము. ఒకానొకసారి అతడు శ్రీరామునితో-

**శ్లో॥ దేహదృష్ట్యాతు దాసోఽహం జీవదృష్ట్యా త్వదంశకః**
**వస్తుతస్తు త్వమేవాహం ఇతి నిశ్చితమేః మతా॥**

అనగా "ప్రభూ! దేహదృష్ట్యా దాసుడనగు నేను, జీవ రూపేణ మీ అంశను కాని, పరమార్థదృష్టితో చూడగా నేనూ మీరూ ఒకటేనని నా నిశ్చితాభిప్రాయము" అనినాడు.

హనుమంతుడు ప్రసన్నుడగుట ఆలస్యము గాదు. "రామ రామ సీతారామ" అని జపిస్తే చాలు. ఆ రామభక్తుడు ప్రసన్నుడౌతాడు. మానవుడెలాగైనా భగవదోన్ముఖుడు కావాలనీ, జన్మ జరా మరణాదుల నుంచి ముక్తి నందాలనీ, దయామయుడైన ప్రభునివైపు పురోగమించాలనీ, స్వామికి సర్వస్వాన్నీ సమర్పించి తాను సునిశ్చిత మంగళ ప్రదముల నందాలని నిరంతరము ప్రయత్నించాలి. ఇందుకు కృపామయమూర్తి యైన శ్రీ హనుమంతుడు సదా ప్రయత్నిస్తాడు. ఏదో వంకతో ప్రేరణా, ప్రోత్సాహములను ప్రసాదిస్తూంటాడు. అతడు ప్రాణాధికంగా ప్రేమిస్తూంటాడు కూడ.

అమంగళముల నంతముచేసి సన్మంగళములను చేకూర్చునట్టి భక్తవరుడు హనుమంతుడు. భక్త శ్రేష్ఠుడు, భక్తజనరక్షకుడు అయిన పావని చరిత్ర పరమ పవిత్రమై, పరమమధురమై, పరమాదర్శము, అత్యద్భుతమునై యున్నది. పావని జనని పుణ్యాశీలిని యగు

అంజనాదేవి. కాని రుద్రవీర్యసముద్భవునిగ, వాయుసుతునిగ, కేసరీ నందనునిగ ఆయనకు నామాంతరములు గలవు. అనగా శివ, వాయు, కేసరు లీతని జనకులు. ఈ విషయాలను స్పష్టీకరించు గాథ లనేకములుగలవు. వివిధ పురాణ వర్ణిత, కల్పాంతర భేద గాథలను సమన్వయపరచుకొనగల సంప్రదాయ సిద్ధమైన ఆధ్యాత్మికదృష్టి, శ్రద్ధ, విశ్వాసము లత్యవసరములై యున్నవి. ఈ విషయ సర్వస్వముపై పురాణాలలో కూలంకషచర్చ జరిగియున్నది.

*కిష్కింధాకాండలో శ్రీరామచంద్రుడు:-*

**శ్లో॥ నాన్ ఋగ్వేదవినీతస్య నాయజుర్వేద ధారిణః**
**నా సామవేద విదుషః శక్యమేవం ప్రభాషితుమ్॥**

*(వాల్మీకి రామాయణం)*

తా॥ ఋగ్వేద, యజుర్వేద, సామవేదాధ్యయన రహితుడు ఈ రీతిని భాషింపజాలడు. **(అనగా హనుమంతుడు సర్వవేద పారంగతుడని యర్థము.)**

ఈ విధంగా కిష్కింధాకాండనుండి శ్రీరామ పట్టాభిషేక ఘట్ట పర్యంతము ప్రతీ ప్రకరణము నందు హనుమంతుడు ప్రధాన రూపమున విరాజిల్లినాడు. ఇతడు లేనిచో రామాయణము అసంపూర్ణముగనే యుంటుంది. ఇతనిని మనం రుద్రావతారునిగా భావించి "రుద్రమూర్తయే నమః"యని పూజిస్తూయున్నాము. ఈ మహాత్ముని స్మరణమాత్రమున బుద్ధిబలము, యశోధైర్యములు, ఆరోగ్య నిర్భయత్వములు, సుదృఢత్వ వాక్పటుత్వములూ కూడా లభిస్తాయి.

# మన హనుమంతుడు

శ్లో॥ గోష్పదీకృత వారాశిం మశకీకృత రాక్షసం
రామాయణమహామాలారత్నం వందేఽనిలాత్మజం॥

ఈ పవిత్ర భారతదేశములో జన్మించిన ధర్మాభిమాను లందరూ రామాయణ గ్రంథాన్ని పారాయణ చేస్తూనే యుంటారు. సామాన్యులు కూడా ఆ గ్రంథ ప్రతిపాద్య నాయకుడైన మర్యాదా పురుషోత్తముడగు శ్రీరామచంద్రుని గాధను న్యూనాధిక రూపములో పఠించియో, ఆలకించియోయే యుంటారు. ఈ పవిత్ర గ్రంథము మనకు మార్గదర్శకమైనది. మన ఉత్తమ సంస్కారములన్నింటిమీద రామాయణ ప్రభావము ఉంది.

తల్లులు మన బాల్యమునందే రామాయణ గాథను మనకు వినిపించేవారు. భజన సంఘాలవారు రామ భజనలను చేస్తూ భక్తజనావళిని ఆనందసాగరమున ముంచెత్తెడివారు. పౌరాణికులు శ్రీరామగాథను పఠించి మనకు వినిపించెడివారు. ఒక్క రామాయణ మహాకావ్యమునందే మాతాపితరుల, సతీపతుల, పితాపుత్రుల, సహోదరీ బాంధవుల, రాజు ప్రజల, ప్రభు సేవకుల పరస్పరకర్తవ్యాన్ని గురించి నేర్చుకోవలసినవి ఎన్నో ఉన్నాయి. రామాయణ గ్రంథ ప్రధాన నాయకుడు శ్రీరామ చంద్రుడే అయినా, అందులో కిష్కింధాకాండ నుండి శ్రీహనుమంతుని మహోన్నత గుణగణాలు మనకు విశేషంగా లభిస్తాయి.

✡ ✡ ✡

మ॥ తపనాకార ఘనద్యుతీ! నగధృతీ! వైతేయ కాలాకృతీ!
జపహోమాదికృతీ! బృహస్పతిమతీ! సంతుష్ట సీతాపతీ!
కపిరాజాప్తమతీ! మహాగుణతతీ! కాకుత్స్థ సేవారతీ!
విపులానందయతీ! ప్రభంజనగతీ! - విశ్వోన్నతీ! మారుతీ!
(శ్రీ కొక్కొలపూడి కోదండరామకవి)

# సుందరకాండ సారం

గ్రంధకర్త నామాది వివరణలు

మూలం : పరమపూజ్య
శ్రీశ్రీశ్రీ మొరార్జీ బాపూజీ మహరాజ్
సద్విచార్ పరివార్
అహమ్మదాబాద్ (గుజరాత్)

అనువాదకులు : శ్రీ పురాణపండ రాధాకృష్ణమూర్తి

తులసీదాస మహాకవి పరమాత్మ ప్రార్థనతో సుందరకాండ రచనకు శ్రీకారం చుడతాడు. ప్రథమ మంత్రంలో ప్రభువుయొక్క నిర్వాణ ప్రద శాంతి ప్రద శాశ్వతరూప వందనం జరిగింది. ద్వితీయ మంత్రంలో గోస్వామి ప్రభువు నిలా యాచిస్తాడు.

**శ్లో॥ నాన్యస్పృహా రఘుపతే హృదయేఽస్మదీయే**
**సత్యం వదామి చ భవా నఖిలాంతరాత్మా**
**భక్తిం ప్రయచ్ఛ రఘుపుంగవ నిర్భరాం మే**
**కామాది దోషరహితం కురు మానసం చ॥**

ఈ శ్లోక భావం అత్యంత సుందరమైనది.

"ప్రభూ! నువ్వు అఖిల బ్రహ్మాండాలకూ అంతరాత్మవు. సర్వుల హృదయభావాలనూ నువ్వెరుగుదువు. హేరఘు పుంగవా! నాకు నీ దృఢ భక్తిని ప్రదానం చెయ్యి. నా అంతరంగం నుండి కామాది వికారాలను దూరం చెయ్యి."

తృతీయ శ్లోకంలో హనుమ ద్వందనం జరిగింది. గోస్వామి హనుమంతుని సద్గుణాలను స్మరించనారంభిస్తాడు. మారుతి అనంత గుణాఢ్యుడని ఆయనకు తెలుసు. కనుకనే "సకలగుణ నిధానం" అని వందనం సంపూర్ణం చేసి సుందర కాండ కథను ఆరంభిస్తాడు.

'జామ్బవన్తకే వచన సుహా ఏ। సుని హనుమంత హృదయ అతిభా ఏ। తబలగిమోహిపరిఖేహు తుదుభాయీ। సహిదుఃఖ కందమూలఫల బాఈ'

జాంబవంతుని సుందరకథనం హనుమంతునికి విశేషంగా నచ్చుతుంది. అతడు తోటి వానరులతోటి అంటాడు "సోదరులారా! నేను సీతామాతను అన్వేషించ వెళుతున్నాను. నేను మరలి వచ్చేవరకూ మీరు కందమూలాలను భక్షిస్తూనాకై ప్రతీక్షిస్తూ ఉండండి. నేను అవశ్యం మరలి వస్తానని మీకు విశ్వాసపూర్వకంగా చెబుతున్నాను. మరలి వచ్చే కాలపరిమితిని గురించి నేనిప్పుడు చెప్పలేకపోతున్నాను. కాని ఒక విషయం మాత్రం నిశ్చయం. ప్రభువులు నాకు అప్పగించిన పనిని మాత్రం నేను పూర్తి చేసుకొనియే వస్తాను."

తన అనుచర సహచరవర్గంతో తాను తప్పక మరలి వస్తానని హనుమంతుడు ఎందుకు చెప్పాడన్న ప్రశ్న ఉదయిస్తుంది. మరలి వచ్చే అవధి నిశ్చయం కాకుంటే సర్వులనూ శ్రీరామ సన్నిధికే పంపి ఉండేవాడు. సాగరాన్నే లంఘించలేని వారు లంకలో తనకేమైనా ఆపదవస్తే ఎట్టి సహకారాన్నీ అందించలేరని కూడా అతనికి తెలుసు. అయినా తన సహచరులందర్నీ అతడు తన రాకకై నిరీక్షించమనియే చెబుతాడు.

ఈ యోచనలో హనుమంతునికి ఓ దృఢమైన అభిప్రాయం ఉంది. పరోపకారంలో, లేదా, భగవత్కార్యంలో సర్వులూ ఈ దృష్టినే కలిగి ఉండాలి.

సర్వులనూ పంపివేసి, ఆపై స్వయంగా కార్యసిద్ధి సందేశంతో హనుమంతు డొక్కడే పురోగమించి ఉంటే శ్రేయస్సుఏకమాత్రుడైన హనుమంతునకు మాత్రమే దక్కుతుంది. కాని, భగవత్కార్య సంపాదనా యశస్సును ఆ మహాత్ముడు సర్వులకూ అందించా లనుకున్నాడు. అందుకే అతడు వారితో మీరు సాగరతీరాన్ని విడనాడి నేను మరలి వచ్చే వరకూ ఎక్కడకూ పోవద్దని కూడ చెప్పాడు. "రామకార్యాన్ని సాధించుకుని నేను మరలి వచ్చిన తరువాతనే మనమందరం కలిసి ప్రభు సన్నిధికి వెడదాము" అన్నాడు. తద్వారా కార్యసాధన వల్ల లభించిన ప్రశంసలు సర్వవిధాలా తన సమాజాని కంతకూ లభిస్తాయి కదా!

కీర్తి ప్రాప్తిలో సర్వులూ భాగస్వాములై ఉండాలన్నది హనుమంతుని దృష్టి. సత్కార్యంలో సర్వులనూ పాల్గొన జెయ్యాలి.

సాగరతీరంలో ఓ పర్వతం ఉంది. ఒక్క గెంతు గెంతి మారుతి దాని పైకి ఎక్కాడు. రామకార్య సంబంధితమైన సంపూర్ణ యాత్రలో అతడుమూడు పర్వతాలను అధిరోహించాడు. ప్రథమ పర్వతం ఎక్కి దాహంగా ఉన్న వానరులకు అతడు సరోవరాన్ని గురించి చెప్పాడు. ద్వితీయ పర్వతం ఎక్కి సాగరోల్లంఘన చేసాడు. తృతీయ పర్వతం లంకలో ఉంది.

పర్వతత్రయాన్ని అధిరోహించడమంటే సాధకుడు పరమాత్మ సంధానంలో మనసా, వాచా, కర్మణా-చాంచల్య కంపనాలు రానట్టి దృఢమైన భూమికపై స్థిరుడై ఉండడం.

గోస్వామి భావనానుసారం పర్వతం - ధైర్య అచలతా సర్వస్వప్రతీక. భగవత్కార్యానికి ధైర్య, స్థైర్య, అచలతత్వాలు లేకుంటే అదీ నెరవేరదు.

లంకా ప్రయాణవేళలో మారుతి సహచరులతో అంటాడు. "సోదరులారా! నేను బయలు దేరుతున్నాను నన్ను ఆశీర్వదించండి".

భగవత్కార్య సిద్ధికి సాధకుడు నిరహంకారి కావడము అత్యంతా వశ్యకమైనది. సత్కార్యం చేసినా మౌనంగా ఉండగల్గడం అత్యంతా వశ్యకమైనది.

సీతాన్వేషణార్థం బయలుదేరిన వానర భల్లూక దళాలలో భగవత్కార్యాన్ని నెరవేర్చగల శక్తిశాలి హనుమంతుడు మాత్రమే. అయినా అతడు నిరహంకారిగా, మౌనిగా ఉండిపోయాడు. పవనాత్మజుడు సర్వులకూ వినయంగా ప్రణమిల్లాడు. భక్తివర్ధిల్లడంతో సర్వులకూ ప్రణమిల్లాలన్నభావం జాగృతమౌతుంది. అహంకారభావమే శిరస్సుపై తాండవ మాడుతుంటే శిరస్సు ఒంగదు. నెత్తిమీద బరువు శిరస్సును అవనతం చేయడంలో ఆటంకాన్ని కలుగజేస్తుంది. జ్ఞాన, అహంకార భావాలనూ, పుస్తకజ్ఞాన - భారాలనూ మోసేవాడు నమస్కరించజాలడు. యధార్థ జ్ఞానం కలిగిన మీదటనే అహంకారం నశిస్తుంది.

హనుమంతునిలో 'నమత్వం' అనే ఈ మహత్తర గుణాన్ని ఇక్కడ తిలకిద్దాము.

## శ్రేయాంసి బహువిఘ్నాని

పదే పదే రఘురాముని శ్రీచరణారవిందాలను స్మరించి మారుతి పైకి ఎగిరాడు. అతడు ఆకాశమార్గంలో ఎగురు తున్నాడు.

సాగరదేవుని హృదయం హర్షోల్లసితమై "నేడు నాజన్మ ధన్యమైనది. నన్ను లంఘించుచున్నది, ఓ రామభక్తుడు కదా! ఇది నాకు మహాదృష్టమే!" సాగరగర్భంలో మైనాక నామకపర్వతరాజు ఉంటున్నాడు. అతనికి రెక్కలున్నాయి. పురాణాలను అనుసరించి ఆదికాలంలో పర్వతాలన్నిటికీ రెక్కలుండేవి ఆపర్వతాలు ఎగిరి అహంకారవశాన యోచించకుండ ఎక్కడ పడితే అక్కడ వ్రాలుతుండేవి. దానివల్ల గ్రామాలకు గ్రామాలు అణగి పోయేవి. కనుక, లోకకళ్యాణార్థం మహేంద్రుడు వజ్రాయుధంతో వాటి రెక్కలను నరికేసాడు. కానీ, మైనాకునకు మాత్రం సాగరగర్భంలో ఆశ్రయం లభించడంవల్ల, అతడు సురక్షితముగా ఉండిపోయాడు.

నిజాశ్రితుడైన మైనాకునితో సాగరుడు "మైనాకా! నువ్వు పైకిలేచి భగవద్భక్తుడైన హనుమంతునకు విశ్రాంతిని ప్రసాదించు" అన్నాడు. మైనాకుని శిఖరాలు స్వర్ణమయాలు, సాగరతలంనుండి అతడు బయటకు లేచాడు. చేతులు జోడించి అతడు మారుతిని ప్రార్థిస్తూ "హనుమా! నా ఆతిధ్యాన్ని స్వీకరించు. కొంతసేపైనా నాపై విశ్రమించు. మార్గం సుదీర్ఘంగా ఉందికదా!" అంటాడు.

ఈ ప్రసంగంలో తులసీదాసభక్తుని భావాన్ని గ్రహించండి. జీవితంలో భగవత్ప్రాప్తికై యాత్ర కొనసాగేవేళలో స్వర్ణశిఖర సదృశమైన అనేక విశ్రమస్థలాలు వస్తాయి. వైభవలోభాలు ఆకర్షిస్తాయి. సుఖ సాధనల బాహుళ్యం ఎదురుగావచ్చి ఆహ్వానిస్తుంది. సంపత్తుల ఆధిక్యత విపత్తి అనీ, సుఖాధిక్యత దుఃఖమనీ గోస్వామి అంటాడు.

హనుమంతుడు అత్యంత సావధానంగా ఉన్నాడు. అతడు యోచించి "స్వర్ణం మానవునికి విశ్రాంతి నివ్వదు. కాని దానిని తిరస్కరించనూరాదు" అనుకుంటూ, మైనాకశిఖరాలను మాత్రం స్పృశించి అతనికి కృతజ్ఞతలు తెలియజేస్తూ "మైనాకా రామకాజకీవా బినుమోహికహా విశ్రామ్" అంటాడు.

యాత్ర సాగుతూన్నది. దేవతలు హనుమంతుని బుద్ధిబలాన్ని తెలుసుకోదలచి - నాగమాత అయిన సురసను పిలిచి "అమ్మా! మారుతి మార్గానికి విఘ్నాన్ని కలిగించి. నువ్వు అతని బుద్ధి బలాన్ని పరీక్షించు" అని కోరాడు.

ఆకాశమార్గంనుండి సురస హనుమంతుని యాత్రా మార్గానికి అవరోధంగావచ్చి "నేడు దేవతలు నిన్ను నాకు ఆహారంగా సమర్పించారు. నేను నిన్ను భక్షిస్తాను" అంటుంది.

హనుమంతుడు చేతులు జోడించి "మాతా! నన్ను భక్షించడం వల్ల నీ ఆకలి తీరుతుందీ అంటే అలాగేకానీ. కాని నా ప్రార్థన ఒకటి ఆలకించు. నేను శ్రీరామకార్యార్థినై యాత్ర చేయుచున్నాను. శ్రీరామసందేశాన్ని జానకీదేవికీ, ఆ దేవి సందేశాన్ని రామచంద్రులకూ విన్నవించిన పిదప నేను నీ దగ్గరకు వస్తాను. ఆపై నీ ఆకలిని తీర్చుకొందువు గానీ, ప్రస్తుతం నా పురోగమనానికి విఘ్నం కలిగించకు" అన్నాడు.

సురస "నేను నాగమాతను. ఆకలివేసిన క్షణంలో నేను నా గ్రుడ్లనైనా సరే భక్షించివేస్తాను. అట్టిదశలో నిన్ను విడిచి పెడతానా? పైగా నువ్వు మరలి వస్తావనడానికి నమ్మకమేమిటి? ఇప్పుడే నేను నిన్ను మింగివేస్తాను" అన్నది.

హనుమంతుడు "మరలివస్తానని నేను వాగ్దానం చేస్తున్నాను. నువ్వు స్త్రీవి. నేను ఓ నారీమణిని ఉద్ధరించే కార్యంలో నిమగ్నుడనై

వెళుతున్నాను సీతాదేవి రావణుని బందీలో ఉంది. పరాధీనురాలైన ఆ నారీమణి సందేశాన్ని నేను శ్రీరామచంద్రులకు అందజెయ్యాలి, నువ్వు సహకరించవలసిందే" అని సామంగా చెప్పాడు.

సురస అంగీకరించకపోవడంతో - ఆమెను తనను మింగడానికి రమ్మంటాడు.

సురస యోజన విశాలంగా తన నోటిని తెరుస్తుంది. మనసా రామచంద్రుని స్మరించి మారుతి తన శరీరాన్ని రెండు యోజనాలు పెంచుతాడు. సురస నాలుగు యోజనాలు తన వదనాన్ని విస్తృతం చేస్తుంది. హనుమంతుడు ఎనిమిది యోజనాల శరీరాన్ని ధరిస్తాడు చివరకు "సత జోజన తేహి ఆనసకీన్హా అతిలఘురూపమ పవనసుత లీన్హా" సురస శతయోజన వైశాల్యంతో తన నోటిని విస్తరింపజేయగా మారుతి అతి సూక్ష్మరూపాన్ని ధరించి యుక్తిగా కార్యాన్ని సాధించదలచి సురసనోట ప్రవేశించి, ఆమె నోటిని మూసుకునే లోపల బయటకు వచ్చేస్తాడు. "అమ్మా! నువ్వు నన్ను భక్షించాలికదా! నేను నీనోట ప్రవేశించి బయటకు వచ్చేసాను. నువ్వు నన్ను భక్షించినట్లే అయినది. ఇక నువ్వు నాకు మార్గాన్ని ప్రసాదించు" అనగా, హనుమంతుని బుద్ధిబలానికి అత్యంత ప్రసన్నురాలైన సురస అతణ్ణి ఆశీర్వదిస్తూ - "హనుమా! అవశ్యం నీ శ్రీరామకార్యం సిద్ధిస్తుంది" అని ఆశీర్వదించింది. సురస వెళ్ళగానే మారుతి పురోగమించాడు.

సురసను శిక్షించగల శక్తిసంపన్నుడైనా కూడా హనుమంతుడు ఆమెకు ఎందుకు నమస్కరించా డన్న ప్రశ్న వస్తుంది.

దైవకార్యాన్ని సాధించడానికి పురోగమించనున్న వాని సమక్షంలో దర్పపూర్ణమైన వ్యక్తిత్వం ఏదైనా ఎదురైతే సాధకుడు దానిని ఎదుర్కొనడానికి ప్రయత్నించరాదు. దానికి విపరీతంగా తన గరిమను వర్థిల్లజెయ్యాలి. తద్వారా ప్రతిద్వంద్వి స్వయముగా లొంగిపోతాడు.

తల వంచేస్తాడు. రెండవ విషయం-విపరీతంగా వర్ధిల్లితే అనంతర కాలంలో అది తగ్గడం చాలా కష్టమవుతుంది. భక్తిమార్గంలో అధికారదర్పాన్ని జీర్ణం చేసుకుంటూ వినయంగా వినమ్రంగా కార్యాన్ని సాధించ ప్రయత్నించినవాడు తప్పనిసరిగా సఫలత్వాన్ని పొందుతాడు. భగవత్కార్యయాత్రలో స్పర్ధ కలిగి ఉండడమే ప్రథమ విఘ్నమౌతుంది. భక్తితో ప్రతిద్వంద్విత్వవృత్తి లేనివానికి శత్రువులు కూడ తలలు వంచేస్తారు. అంతేకాదు శుభకామనలను వ్యక్తంచేస్తారు. అతని మార్గంలో వచ్చే అవరోధాలుగూడ ఆశీర్వాదాలుగా మారతాయి. స్పర్ధను నివారించి మారుతి తనను సంఘర్షణ నుండి రక్షించుకున్నాడు. సురసారూపమైన అవరోధం నుండి ఆశీర్వాదం పొందాడు.

మహాత్ములు సురసను వాసనలకు ప్రతీకగా భావిస్తారు. వాసనలు సర్వదా అధికాధికంగా ముఖాన్ని నోటినీ వ్యావృతం చేస్తూంటాయి. వాసనలకు ఎన్నడూ తృప్తి అనేది కలుగదు. వాసనల నుండి విశ్వంలో ఏమూలాకూడా రక్షణ పొందలేరు.

యావత్ సాగరం మీదా సురస వ్యాపించిపోయింది. భావ మేమంటే సంసార సాగరం వాసనావృతమై ఉంది. అందుకే దాని బారినుండి ఎవరూ తప్పించుకోజాలరు.

"కంటకాన్ని కంటకంతోనే తొలగించుకోవాలి. సాంసారిక వాసనలన్నిటినీ జయించడానికి భగవద్భావాలను జాగృతం చేసుకోవా" లంటాడు తులసీదాసు.

సురసను తిరస్కరించి మారుతి పురోగమిస్తాడు. కానీ అతని గమనం అకస్మాత్తుగా ఆగిపోతుంటే తన ఛాయను ఎవరో బంధిస్తూన్నట్లు అతనికి అనుభవం కలిగింది. నాలుగుదిక్కులూ చూచినా అతనికెవరూ కనబడలేదు. క్రిందకు చూడగా సాగరగర్భంలో కూర్చుని ఓ రాక్షసి తన ఛాయను స్తంభింపజేస్తున్నది. ఆ రాకాసి పేరు సింహిక.

భక్తిమార్గంలో ప్రథమ విఘ్నం పైనుండి వచ్చింది. రెండవ విఘ్నం సాగర గర్భంనుండి వచ్చింది. ఇది దాని ప్రథమ విచిత్రత. రెండవ విచిత్ర మేమంటే అది జలజంతువులను విడనాడి ఆకాశ జీవులను ఆకర్షించి భక్షించి వేస్తున్నది.

పరమాత్మ ప్రాప్తిమార్గంలో ఈర్ష్య కలిగి ఉండడం అత్యంత బాధాకర విషయమే. దీనిపట్ల సాధకుడు పూర్ణసావధానుడై చరించాలి.

సాగరంలో సింహిక ఉండడమంటే మానవహృదయం సాగర సదృశ విశాలమైనదైతే అందులో ఎక్కడో అక్కడ ఈర్ష్యాబీజం ఉంటుంది. సింహిక జలచరాలను భక్షించదు. ఈర్ష్యాస్వభావం అంతే. అది తనతో సమానులను వేధించదు. తనకన్న ఉన్నతులైనవారిని సర్వదా క్రిందకు పడగొట్టాలని ప్రయత్నం చేస్తుంది.

మానవుడు ఎవరిమీదనైనా ప్రత్యక్షంగా దెబ్బకొట్ట లేకపోతే అతడు వాని ఛాయను పట్టుకుంటాడు. ఛాయ నల్లగా యుంటుంది. భావ మేమంటే ఈర్ష్యాగ్రస్తుడైనవాడు పరుల శీలోజ్జ్వల చరిత్రను దర్శింపజాలక వాని ధూమాల పక్షాన్ని పట్టుకుంటాడు.

హనుమంతునికి ఛాయా శ్యామలత్వంలో కూడ కళంకమన్నది ఏదీలేదు. ఆ శ్యామలత్వం అతని రోమరోమాలలోనూ వ్యాపించియున్న శ్రీరామచంద్రుని శ్యామవర్ణ స్వరూపమే.

సింహిక మారుతి ఛాయను స్తంభింపజేయడంతో అతడు ముష్టి ప్రహారం చేసి పురోగమించాడు.

భగవద్యాత్రా మార్గంలో వాసన, ఈర్ష్యా రూపములైన విఘ్నాలను రెండింటినీ అధిగమించి మారుతి లంకానగరం చేరాడు. తీరంలోయున్న పర్వతాన్ని అధిగమించి లంకానగరాన్ని దర్శించ సాగాడు. సువర్ణనిర్మితమైన కోటను చూసాడు. అత డెన్నడూ రావణుని చూడలేదు. అయినా అతడు మనసా రావణుని ప్రశంసించాడు.

కారణం? అతడు పాషాణలోహ నిర్మితమైన కోటనుగాక, సువర్ణ నిర్మితమైన కోటనే ఏర్పాటు చేసాడు.

తులసీదర్శనంలో - బంగారుకోట మోహానికి ప్రతీకయే. ప్రపంచంలో మహామహాత్యాగు లనుకున్న వారు కూడా మోహముక్తులు కాలేదు. మోహగ్రంధి విచ్ఛేదం కానంతవరకు భక్తిసన్నిధికి చేరడం కష్టతరమే.

లంకలో ఆరామాలూ, ఉపవనాలూ, వాటికలూ ఉన్నాయి. మునులను సహితం మోహింపజేసే సుంద రాంగనలు నివసిస్తున్నారు. మదిరాపాన, మాంసభక్షణలు అక్కడ విశేషంగా కొనసాగుతున్నాయి. ఆ భోగనగరంలోని రమణీయ భీభత్స దృశ్యాలను హనుమంతుడు తిలకించాడు.

లంకానగరం యొక్క కోట నలువైపులనుండి రక్షకభటులచే అవరించబడి సురక్షితంగా ఉంది. అయోధ్యలో కాపలావాళ్ళులేరు. అయోధ్యలో మహత్వం స్వర్ణానికికాదు సమర్పణకుంది. ఏ సంపదలో సమర్పణ భావం లేకుండా అపహరణభావం ఉంటుందో అక్కడ కాపలాదారుల అవసరం ఉంటుంది. త్యాగమూ, సమర్పణా ఉన్న సంపదకు కాపలాదారుల అవసరం ఉండదు.

రావణుని భావసర్వస్వం అపహరణకు సంబంధించినదే. స్వర్ణలంకకు ప్రభువే అయినా అతడు తులం బంగారమైనా దానం చేయలేదు. ఈ విషయమై రామాయణంలో ఎక్కడా ఉల్లేఖించ బడలేదు.

నలువైపులా ఉన్న రక్షకభటులను తిలకించి, మారుతి రాత్రివేళ లంకలో ప్రవేశించా లనుకున్నాడు. కారణం? మానవమాత్రుని యదార్థ స్వరూపం రాత్రివేళలోనే స్పష్టమౌతుంది. పగటివేళ మానవుడు కృత్రిమ వ్యవహార కపట రూపాదులతో తన చరిత్రను కప్పిపుచ్చుకుంటాడు.

హనుమంతుడు లంకయొక్క వాస్తవిక రూపాన్ని దర్శించదలచాడు. అందులకే అతడు తత్కార్యార్థం రాత్రిసమయాన్ని ఎన్నుకున్నాడు.

రెండవ విచిత్రం హనుమంతుడు అత్యంత సూక్ష్మరూపాన్ని ధరించడంలోని ఆంతర్యం. మానవుడు ఓసారి ఉన్నతస్థానాన్ని పొందిన తరువాత ఒంగడం అతని స్వభావానికి వ్యతిరేకమైనది. భక్తిభావం విశేషంగా గలవారే, మహాత్ముల కృపకు పాత్రులు కాగలిగినవారే లఘుత్వాన్ని స్వీకరించ గలుగుతారు. భగవత్కార్య సాధకులైనవారి జీవితాలలో ప్రభుచరణాలయందు అవశ్యభావం ఉండడం అత్యంతావశ్యకమని గ్రహించాలి.

తెరచిన పుస్తక సదృశముగా ఉన్నవారికి కాపలా అవసరంలేదు. రహస్యమున్నచోటనే రక్షణార్థం కాపలాదారులు కావాలి. భేదదృష్టి ఉన్నవాడు కనుక రావణుని జీవితానికి ఆవరణ, రక్షణలు కావాలి.

మారుతి సూక్ష్మ రూపాన్నే ధరించినా రావణుని సంరక్షావ్యవస్థలో బంధింపబడ్డాడు. లంకిణి హనుమంతునితో అంటుంది -

"జానేహి నహీ మరము సఠ మోరా! మోర అహార జహాలగిచోరా?"

"అరే మూర్ఖుడా! నువ్వు నన్ను గుర్తించడంలేదా? లంకాచోరుడా! నాకు ఆహారం కారా" అనడంతో కుపితుడైన హనుమంతుడు -

"ముఠికా ఏక మహాకపి హనీ, రుధిర బమత ధరనీఠన మానీ".

"లంకిణీ! నువ్వు నన్ను-దొంగ-అంటావా? కానీ, రావణుని మించిన దొంగ విశ్వంలో మరియొకడు లేడు. నీ రక్షణలోయున్న అతడు సీతాదేవిని అపహరించాడు. నీలో భేదబుద్ధి వుంది." భేదబుద్ధిని అభేదబుద్ధిగా మార్చాలనియే హనుమంతుడు లంకిణీ మస్తకంమీద కొట్టాడు. ఆ దెబ్బకు అది రక్తం కక్కుకుంటూ నేలకూలింది.

భగవత్కార్యంలో తృతీయ విఘ్నం భేదబుద్ధియే.

లంకిణి అంటుంది "మారుతీ! నువ్వు రామదూతవు. బ్రహ్మ

దేవుడు రావణునకు వరాలిచ్చి మరలే సమయంలో మార్గంలో నేను ఆయనను కలిసాను - రావణునికి మృత్యువు ఎప్పుడు వస్తుంది?- అని, నే నాయనను అడుగగా - ఓ వానరుని ముష్టి ప్రహారంచే నేను వ్యాకుల నైన కొద్ది కాలానికే రాక్షస కులమంతా నశిస్తుం దని ఆయన చెప్పాడు.

ఆంజనేయా! రాక్షసుల వినాశకాలం సమీపించినదని నాకు అవగతమౌతున్నది. ఆ కార్యాన్ని నాతోటే నువ్వు అరంభించావు. నీ దర్శనం కలగడంవల్ల నేను భాగ్యశాలి నయ్యాను".

క్షణకాలం క్రితం మారుతిని చోరుడన్న లంకిణి ఇప్పుడతణ్ణి మహాత్మునిగా ప్రకటించింది. ఆదిలో ఉన్నట్లే హనుమంతుడు ఇప్పుడూ ఉన్నాడు. చోర - సంత భావాలు దృష్టిభేదం వల్ల ఏర్పడుతాయి. రామభక్తుని ప్రహార మాత్రంచేతనే బుద్ధి బాగుపడుతుంది.

సంత, లేదా, సత్సంగమాత్రంచే జీవుని భేదబుద్ధి నాశన మౌతుంది.

ఇప్పుడు హనుమంతుని విఘ్నాలన్నీ దూరమైపోతాయి. సూక్ష్మరూపంలో అతడు లంకలో ప్రవేశించాడు. గోస్వామి వర్ణిస్తాడు-

"మందిర్ ప్రతికర్ సోదాదేఖే జహం తహం అనగినతజోథాజీ"

హనుమంతునికి ప్రత్యేకభవనము మందిరంలా గోచర మౌతుంది. ప్రతిభవనంలోకి అతడు వెళ్ళి అసంఖ్యాక యోధులను చూస్తాడు.

లంకలోని భవనాలు మందిరాలా? లేక హనుమంతునిలో భేదబుద్ధి యున్నదా? మందిర భావనతో హనుమంతుడు లోపలకు ప్రవేశిస్తున్నాడు. కానీ లోపల భోగవిలాసమగ్నులైన రాక్షసులను చూస్తున్నాడు. బాహ్యరూపం మందిరాలు - అంతరంగంలో భోగవిలాసాల-తాండవాలు రావణీయ విచారణాధార ఇదియే.

రావణాంతఃపురములో మారుతి ప్రవేశించాడు. అక్కడ భోగాధిక్యతను చూసాడు. ఇక్కడ భక్తి అసంభవ మనుకున్నాడు బయటకు వచ్చాడు.

లంకానగరమంతా పరిభ్రమించాడు. ఓ భవనంవైపు చూశాడు.

"భవన్ ఏక్ పుని దీఖ్ సుహావా హరి మందిర్ తహం భిన్నబన్వా".

పార్శ్వభాగంలో పృథ గ్రూపేణా నిర్మించబడ్డ మందిరాన్ని తిలకించాడు. ఆ మందిర ద్వారం మీద రామాయుధాలైన ధనుర్బాణాలు చిత్రించబడి ఉన్నాయి. ప్రాంగణములో తులసిమొక్క ఉంది. విధిగా ఇది భగవద్భక్తుని ఆవాసమై ఉంటుందనే అభిప్రాయం హనుమంతునికి కలిగింది. వెంటనే లంకానగరంలో రామభక్తుని అవసరం ఏమున్నదన్న శంక కూడా కలిగింది. తులసీదాసు అంటాడు-

"లంకానిచరని నికరవాసా ఇహఁకహఁ సజ్జనకరబాసా
మన మహుః తరక్ క్రై కలాకా, తేహి సమయ విభీషన్ జాగా"

హనుమంతుడు మనసా తర్క వితర్కాలు కొనసాగిస్తుండ గానే విభీషణుడు మేలుకొన్నాడు. లేస్తూనే అతడు "రామనామ స్మరణ" ఆరంభించసాగాడు. అది వినగానే - తన కొక సజ్జనుణ్ణి కలిసే మహదవకాశం లభించిందని హనుమంతుడు మహానందం చెందాడు.

హనుమదాగమన విభీషణ జాగరణలు ఒక సుందరమైన యోగం అనే చెప్పాలి. హనుమంతునివంటి సంత మహాత్ముడు ప్రవేశించనంత వరకు జీవితంలో యదార్థమైన జాగరణ జరగదని గ్రహించాలి. విభీషణుడు రామజపం బాగానే చేస్తాడు. కానీ రామకార్యాన్ని ఈషణ్మాత్రం చెయ్యడు. అతని భక్తి సుషుప్తమై ఉంది. అందుకే రావణుడు సీతాపహరణం చేసి వచ్చిన తరువాత అతడు నిండుకొలువులో రావణుని నిందించలేదు!

ఇది సుషుప్తభక్తి. సంత మహాత్ముని ఉపదేశంవల్ల జీవితంలో యదార్థ మైన జాగృతి కలుగుతుంది.

ఇతడు రామభక్తుడేనన్నభావం విభీషణుని విషయంలో హనుమంతునికి కలిగింది. ఇతనితో పరిచయం చేసుకోవాలి. సజ్జన సాంగత్యం ఎన్నడూ వ్యర్థం కాదు.

హనుమంతుడు విప్రవేషంలో విభీషణుని దగ్గరకు వెళ్ళాడు. 'తమ రెవరు?' అని విభీషణుడు ప్రశ్నిస్తూనే "మీ దర్శన మాత్రంచే నాకు శాంతి కలుగుతున్నది. తమరు భగవత్సేవకులా? మీపట్ల నా హృదయంలో తీవ్రమైన ప్రేమ ఉప్పొంగుతున్నది. దీనులపై దయచూపునట్టి శ్రీరామ ప్రభువులు నన్ను కృతకృత్యునిచేయ మిమ్మల్ని పంపారా" అన్నాడు.

ఆ ప్రశ్నకు హనుమంతుడు మహానందం చెందాడు. అవశ్యం ఇతడు సత్పురుషుడే అనుకున్నాడు. ఇక అతని దగ్గర దాపరిక మవసరం లేదని భావించి, ప్రప్రథమంలో రామకథను చెప్పి, ఆ ప్రభు చరిత్రను గానం చేసిన తరువాత "నేను రామదూతను" అంటాడు.

సంత మహాత్ములు తమ పరిచయాన్ని ఆరంభంలో ప్రభు నామంతో చేస్తారు! అవసరమైతేనే తమకు సంబంధించిన పరిచయాన్ని చేసుకుంటారు. సాంసారికులు ఆదిలో స్వపరిచయం చేసుకుంటారే కానీ, దైవనామ గుణ కీర్తనలు చెయ్యరు.

సంత జనులు స్వప్రభావాన్ని గుప్తంగా ఉంచుకుంటారు. సాంసారికులు తమ ప్రభావాన్ని చాటుకుంటారు!

హనుమంతుడు స్వనామాన్ని వ్యక్తం చేయడంతో విభీషణుడు అతని శ్రీచరణాలపై వాలిపోయాడు.

మారుతి అతణ్ణి హృదయానికి హత్తుకుంటాడు. భక్తులిద్దరి సమాగమం జరుగుతుంది. విభీషణుడు "మారుతీ! నీరాక కారణంగా

ప్రభువులు నాపై దయచూపా రనిపిస్తోంది. అచిరకాలంలోనే నాకు శ్రీరామప్రభు దర్శనమౌతుందని విశ్వాసం కలుగుతోంది." అనగా - హనుమంతుడు "విభీషణా! ఈ రాక్షస నగరంలో నువ్వు ఎలా భక్తిసాధన చెయ్యగలుగు తున్నావు?" అని ప్రశ్నించాడు. అందుపై విభీషణుడు "మారుతీ! ముప్పైరెండు దంతాల మధ్య నున్న నాలుకవలె నేనిక్కడ ఉంటున్నాను" అన్నాడు.

జిహ్వా కోమలమైనది శూలాలవలె గ్రుచ్చుకునే ముప్పై రెండు దంతాల మధ్య దానిని రక్షించుకోవలసి వస్తున్నది. రాక్షస నిలయమైన లంకలో విభీషణుని స్థితి అలా ఉంది/హనుమంతుడు "విభీషణా! నీకిట్టి యోగం లభించినదంటే శ్రీరామచంద్రుని కృప నీపై సంపూర్ణంగా ఉన్నట్లే. నేను యథార్థమే చెబుతున్నాను శరీరంలో ముందుగారాలిపోయేవి యేవి? దంతాలా? నాలుకా!" అని అడిగాడు.

"దంతాలే హనుమా !" అని జవాబిచ్చాడు విభీషణుడు.

"అయితే విను ఒకమాసం కాలవ్యవధిలో రామబాణాల వల్ల ఇక్కడున్న రాక్షసులు దంతాలవలె అంతమైపోతారు. జిహ్వావలె ఉన్న నువ్వు మాత్రం శాశ్వతంగా ఉంటావు" అన్నాడు. శాశ్వతంగా ఉండడమన్నది - సంతత్వానికి ప్రతీక.

దంతాలు దుర్జనులు. జిహ్వా సజ్జనుడు. దుర్జనులమధ్య సజ్జనుడు మెలగవలసి వస్తుంది. దుర్జను లెంతగా వేధించినా సజ్జనుడు నీతిని విడువజాలడు. దంతాలమధ్య ఏమైనా చిక్కుకుంటే నాలుక దానిని తీసివేస్తుంది. అలాగే సజ్జనుడు కూడ దుర్జనులమధ్య ఉంటూనే వారి కష్టాలను, సంతాపాలను దూరం చేస్తాడు.

హనుమంతుడు విభీషణునకు ఓ నూతనమైన దృష్టిని ప్రసాదించాడు. విభీషణుడు అనుభవించిన దుఃఖస్థితి ఇప్పుడు సుఖస్థితిగా మారింది.

సంత - స్థితి మారదు. వారు స్థితి విశేషాన్ని దర్శించే దృష్టిని మాత్రమే మారుస్తుంటారు. విభీషణుడు "హనుమా! నీ వంటి భక్తశ్రేష్ఠుని దర్శనం కలిగిందంటే నాపై రామచంద్రు లకు విశేష కృప కలిగిందనియే భావిస్తున్నానన్నాడు".

కించిత్ దుష్టస్వరంతో మారుతి "విభీషణా! నీవంటి వెర్రివారిపై ప్రభువులు ఎన్నడూ దయచూపరు. నేను సదా రామసేవలో ఉంటాను కనుక ఎవరిపై రామకృప ఉంటుందో నాకు తెలుస్తుంది". - అనగా-

విభీషణుడు "హనుమా! నేను ఏకాంతంలో రామనామ జపం చేస్తున్నాను. నిశాచరనగరంలో భగవన్మందిరాన్ని ఏర్పాటు చేసాను. అయినా భగవానుడు నాపై దయచూపడా?" అని అడిగాడు.

"చూపడు. నువ్వుకేవలం రామనామ జపం చేస్తున్నావే కాని, రామకార్యాన్ని సాధించడంలేదు. నువ్వు జపించే శ్రీరామచంద్రుని ఇల్లాలినే నీ అన్న అపహరించి తీసుకువచ్చాడు అతని సభలో నువ్వు మహామంత్రివి. అయినా, ఎన్నడైనా "అన్నా నువ్వు దుష్కార్యం చేసావు" అని అన్నావా? సీతా మాతను సందర్శించావా? ఒక్కసారైనా ఆమె సన్నిధానానికి వెళ్ళావా? ఎవరి నామాన్ని నువ్వు స్మరించుచున్నావో అతని ఆదర్శ సంస్కృతులను నువ్వు సేవించగలిగిననాడే ఆ ప్రభువులకృప నీపై కలుగుతుంది"- అని బోధించాడు హనుమ.

భగవత్కృపను పొందడానికి భగవన్నామంతోబాటు దైవకార్య సమన్వయం కూడ జరుగుతుండాలి. కేవలం జపం మాత్రం చేస్తూ రామకార్యాన్ని ఆచరించనివాడు రామకృపకు పాత్రుడు కాజాలడు.

విభీషణుడు అంగీకరించాడు. "హనుమా! ఇక నేను రామకార్యాన్ని సాధిస్తాను! రామకృపకు పాత్రుడనౌతాను" అన్నాడు.

"విభీషణా! రామనామ జపంతో రామకార్య సమన్వయ మైతే ప్రభువు నిన్ను ప్రేమిస్తాడే కాని కరుణించడు. కృప చూపడం కంటే ప్రేమించడమే విశేషమైనది.

సోదరా! విభీషణా! నేను జానకీమాతను దర్శించాలను కుంటున్నాను".

"మారుతీ! ఏ సంబంధంగానువ్వు నన్ను సోదరా అని సంబోధించావు"

"ఏ సోదరులకన్నా, విభీషణా! మన భ్రాతృత్వం అత్యంత సన్నిహిత మైనది. మన దౌర్భాగ్యమేమంటేనే నింతవరకూ పితృదర్శనమే చేసాను. నువ్వు మాతృదర్శనము చేసావు. నువ్వు నేడు నాకు సీతామాతను దర్శింప జెయ్యి. త్వరలో నేను నీకు సాగరతీరంలో రామప్రభు దర్శనం చేయిస్తాను". విభీషణుడు హనుమంతుని కౌగిలించుకున్నాడు. సీతాదర్శన మార్గాన్ని అతడు హనుమంతునకు చెప్పాడు.

విభీషణుడు ఇంకా సంపూర్ణ జాగరణను పొందలేదు. అతడు స్వయంగా చెంగటనుండి హనుమంతునకు జానకీదేవిని దర్శింపజేయాలి, కాని, ఇలాచేస్తే కార్యసిద్ధి ఔతుంది. అని ఉపదేశకునివలె పలికాడు.

విభీషణుడు సంపూర్ణ జాగరణను పొందడానికి ఇంకా సమయం పడుతుందని హనుమంతుడు గ్రహించాడు.

సూక్ష్మరూపాన్ని ధరించి హనుమంతుడు ఆశోకవనంలో ప్రవేశించాడు. అక్కడ అనేకములైన తరులతాగుల్మాదులు వికసించిన పుష్పాలతో మనోహరంగా ఉన్నాయి. ఉద్యానవన శోభను తిలకిస్తుంటే అక్కడ "సదా వసంత ఋతువే ఉంటుందా!" అన్నట్లుంది.

ఓ అశోక వృక్షం క్రింద ఓనారీమణి దైన్యహైన్యస్థితిలో ఉండడం అతడు చూసాడు.

ఆమెశరీరం కృశించియుంది. శిరోజాలు ఏకవేణీ రూపాన్ని దాల్చాయి. మనస్సు శ్రీరామ చరణాలపై లగ్నమై వుంది. శ్వాసోచ్ఛ్వాసలపై రామజపం అఖండంగా కొనసాగుతున్నది.

'ఈమెయే సీతామాత' అన్న విశ్వాసం హనుమంతునకు కలిగింది. నాలుగు లక్షణాలద్వారా భక్తిని గుర్తించవచ్చును.

1. సీతాదేవి శరీరం శుష్కించి ఉంది.
2. నిర్విరామంగా ఆమె రామనామజపం చేస్తున్నది.
3. ఆమె దృష్టి స్వీయచరణాలపై ఉంది.
4. ఆమె మనస్సు రామచరణాలపై ఉంది.

భక్తుని శరీరం క్రమక్రమంగా కృశిస్తూంటుంది. భక్తివర్ధిల్లుతూంటుంది. బరువు తగ్గుతూంటుంది. బరువుపెరిగితే భక్తి తరుగుతూంటుంది. శరీర భారము తగ్గడమువల్ల తేజస్సు వర్ధిల్లుతూండడము భక్తికి ప్రథమ లక్షణము.

ద్వితీయలక్షణము జపము కొనసాగడము, జిహ్వతో రామనామోచ్చారణ జరుగుతుంటుంది. ఒక్కొక్కప్పుడు ఎవరిదో నామాన్ని తీసుకుంటుంది. కానీ జిహ్వతో రామ నామోచ్చారణ జరుగుతుంది. ఇది భక్తిస్థితి

భక్తుడు నిజదృష్టిని స్వీయచరణాలపై ఉంచి మనస్సును శ్రీరామచరణాలపై ఉంచుతాడు. భక్తిమార్గసాధకునికి దృష్టి సదా స్వీయచరణాలపై ఉంటూ, మనస్సు ఆరాధ్యుని చరణాలపై సర్వదా ధ్యానమందు లీనమై ఉంటుంది.

"నేను విప్రవేషములో సాక్షాత్కరించుకోనా? స్వస్వరూపములోనే వెళ్ళనా? ముద్రికను అర్పింతునా? ఏమి చేయుదును?" అని, ఆలోచించాడు ఆంజనేయుడు.

తులసీదాసు అంటాడు - భక్తితో దేవిని సమీపించిన సాధకుడు తర్కవితర్కములు చేయరాదు. స్వయముగా సమర్పితుడుకావాలి. భక్తిని చేరికూడ సాధకుడు తర్కవితర్కాలు చేస్తూకూర్చుంటే రావణుడువచ్చి విక్షేపాన్ని కలిగిస్తాడు!

హనుమంతుడు యోచిస్తుండగానే, రావణుడు వికటాట్ట హాసాలతో, ఆడంబరముగా, మండోదరీ సమేతముగా అక్కడకు వస్తూనే-

"సుందరాంగీ! ఒక్కసారి నువ్వు కన్నెత్తి నన్ను చూస్తే నేను మండోదర్యాది రాణులందర్నీ నీ దాసీలనుగాచేస్తాను" అంటాడు.

సీత - రామస్మరణ చేసుకుని, ఓ తృణాన్ని అడ్డుగా పడవేసి... " రావణా! సూర్యోదయానంతరమే కమలం వికసిస్తుంది. మిణుగురు పురుగుల ప్రకాశానికి కమలం వికసిస్తుందా? రాముడు సూర్యుడు, నా మనస్సు కమలము. నువ్వు మిణుగురు పురుగులాంటి వాడవు" అంది.

తనను పురుగని సీత భాషించడముతో రావణుడు కరవాలము తీసి ఆమెను అంతము చెయ్యాలని అడుగువేసి "సీతా! నువ్వు నన్ను అవమానించావు. ఇప్పుడే కృపాణంతో నీ మస్తకాన్ని ఖండిస్తాను" అన్నాడు.

రావణుడు సీతను వధించ అడుగు వేయబోగా హనుమంతుడు కూర్చునిఉన్న వృక్షశాఖ కంపించసాగింది. "ఈ దుష్టుడు ఇంకా ముందుకు అడుగులు వేస్తే నేను వీడి కంఠాన్ని పట్టుకుంటాను. నాతల్లిని వీ డేమి చేసినా నేను సహించను" అనుకున్నాడు - హనుమ.

సీతాదేవి, కృపాణాన్ని సంబోధించి "సోదరీ! నువ్వూ స్త్రీజాతికి చెందినదానివే, నేనూ స్త్రీనే. నాకు దుఃఖము వచ్చినది. దయతలచి నా కుత్తుకపై పడి నన్ను అంతముచెయ్యి. తద్వారా ఈ దుఃఖాలనుండి నేను విముక్తురాలనౌతాను" అంటుంది.

ఖడ్గహస్తుడైన రావణుడు సీతవైపుకు నడవడం చూసి మండోదరి అతని హస్తాన్ని పట్టుకొని "నాథా! అబలను అంతము చెయ్యరాదు. కత్తిని ఒరలో పెట్టండి" అంది.

రావణుడు కత్తిని ఒరలో పెట్టేశాడు. అతడు సీతతో 'మాసము లోగా నువ్వు నా మాట వినకపోతే నేను నిన్ను అంతము చెయ్యడము తప్పదు' అన్నాడు. ఆపై అతడు రాక్షసస్త్రీలను సంబోధించి 'మీరు సీతను నెలలోగా నాకు వశమయ్యేటట్టు వేధించి ఒప్పించండి' అని మండోదరీ సహితంగా వెళ్ళిపోయాడు.//

రాక్షసాంగనలు సీతను వేధించసాగారు. అందులో త్రిజటఅనే స్త్రీమాత్రం సీతాదేవికి సహకరిస్తూ ధైర్యము చెబుతూన్నది. సీతాదేవి త్రిజటను "అమ్మా" అంటున్నది. త్రిజట రాక్షసాంగనలతో - "రావణుడు ఆదేశించినా, మీరు మాత్రము సీతను వేధించకండి. కారణము - నేడు నేను ఓస్వప్నమును కన్నాను. ఓ వానరము లంకలోకి ప్రవేశించినది. అది లంకను దగ్ధముచేసి రాక్షసులను సంహరించినది పరాజితుడైన రావణుడు దక్షిణదిశగా పారిపోయాడు. లంకా రాజ్యము విభీషణునకు దక్కింది. ఇదంతా నేను కలలో చూసాను. అనతికాలంలోనే ఈ స్వప్నము సత్యమౌతుందని నా కనిపిస్తున్నది. కనుక, సీతాదేవికి కష్టము కలిగించకండి" అంది.

రాక్షసాంగనలు భయభీతులై సీతాదేవికి ప్రణమిల్లి వెళ్ళి పోయారు. "నే నిక్కడకు వచ్చాను. ఈమెకు స్వప్నమూ వచ్చినది. ఎలాగైనా భగవానుడు ఈమె స్వప్నాన్ని సత్యము చేయునుగాక!" అని తలచాడు హనుమ.

అతనికి అక్కడే లంకాదహన సంకల్పము కలిగినది. సీతాదేవి త్రిజటతో "అమ్మా! నాకు అగ్నిని తెచ్చిపెట్టు, నేను దగ్ధమైపోతాను" అంది.

"సుకుమారీ! ఇది లంక. ఇక్కడ అగ్ని దొరకదు" అని త్రిజట పలికిన పలుకులను హనుమంతుడు ఆలకించాడు. ఇక్కడ అగ్నిదొరకదన్న మాట. రేపు నేను ప్రతీ ఇంటినీ అగ్నికి ఆహుతి చేస్తాను అనుకుంటాడు.

సీతాదేవిని ఓదార్చి త్రిజట వెళ్ళిపోయింది. సీతాదేవికి రామవిరహము సహించరానిదిగా ఉంది. "ఓ ఇ నాంగారులారా ! మీరు క్రిందకు వచ్చి నన్ను దహించి వేయండి" అని సీతాదేవి తారాగణాన్ని సంబోధించి ప్రార్థిస్తుంది

సీతాదేవి వృక్షనవాంకురాలతో పలుకుతుంది. "మీరు నన్ను భస్మము చెయ్యండి" అని,

సీతాదేవి ఆత్మహత్యా ప్రయత్నములో అధీనురాలు కావడముతో హనుమంతునకు క్షణమొక యుగముగా గడుస్తుంది. సాక్షాత్తు భక్తి సమాప్తి ఆమె మరణయోచన సర్వదా అమంగళ కరమైనదే.

నా తల్లి ఆత్మదాహ విషయాన్ని ఎలా చెప్పగలిగింది? అతనికి తత్కారణం అవగాహనమైంది. రావణుడు ప్రవేశించడముతో సీతాదేవి రామస్మరణ విస్మరించినది. రామ స్మరణలో సీతాదేవిని పునః సంలగ్నము చెయ్యాలని గ్రహించి మారుతి, రామనామాన్ని స్మరిస్తూ రామముద్రికను క్రిందకు పడవేస్తాడు.

సీతాదేవి ముద్రికను తీసి దానిపై చెక్కబడిన రామనామాన్ని చదివింది. ఆమె యోచించసాగింది. రాముని ఎవరూ పరాజితము చెయ్యలేరు. అతడు అజేయుడు. మాయద్వారా కూడా ఇట్టి ముద్రికను తయారు చేయలేరు. అట్టిదశలో ఇక్కడకు ఎవరీ ముద్రికను తీసుకువచ్చి ఉంటారు?

ఈ విధముగా సీతాదేవి యోచిస్తుండగా శాఖపై కూర్చున్న మారుతి రామ కథను ప్రారంభించాడు. అత్యంత భక్తి భావముతో మారుతి కథాగానము చేస్తున్నాడు. రామ కథా శ్రవణంతో ఆమె వ్యథ దూరము కాసాగినది. రామకథలో దుఃఖాలను దూరంచేయగల దివ్యశక్తి ఉంది. పైగా హనుమంతునివంటి గాయకుడే గానమారంభిస్తే చెప్పేదేముంది? సీతాదేవి దుఃఖ మంతా దూరమైపోయింది.

ఆమె ప్రశ్నించకుండా ఉండలేకపోయింది. ఆమె కథను మధ్యలోనే ఆమె ఆపి "వత్సా! ఇంతటి సరసగాథను గానం చేసే నువ్వెవరవు? నా సమ్ముఖానికి రా" అంది.

దీని తాత్పర్యమేమంటే - భక్తి సాధకుణ్ణి ప్రశ్నిస్తుంది."నువ్వు చక్కగా మాట్లాడుతున్నావు, చక్కగా పాడుతున్నావు. స్వయదార్థ రూపములో నా సమ్ముఖానికిరా. ఇంతవరకూ నువ్వు పరిభ్రమిస్తూ వేషాలుమారుస్తూ వచ్చావు. ఇప్పుడు స్వస్వరూపంలోరా. ఉన్నవాడవు ఉన్నట్లుగారా. ఇతరుల దగ్గరనీ వేషాలు సాగుతాయి. కానీ నాదగ్గరకు మాత్రము యదార్థ రూపముతోనే నువ్వు రావాలి".

రామనామాన్ని స్మరించుకుంటూ మారుతి జానకీమాత సమక్షానికి వానర రూపంలోనే వచ్చాడు. అతణ్ణి సీతాదేవి భయాశ్చర్యాలతో చూచి ముఖము తిప్పుకుంది. రాక్షసుడు వానర రూపంలో వచ్చాడేమోనన్న శంక ఆమెకు కలిగినది.

ఎవరినైనా ఆహ్వానించి ముఖము ప్రక్కకు త్రిప్పు కోవడముచే వారిని అవమానించడమే అవుతుంది. కానీ, హనుమంతుడు ఆమె ప్రవర్తనను అపార్థము చేసుకోలేదు. అందుకతడు సుందరమైన అర్థాన్ని తీస్తూ "అమ్మా! నన్ను చూసి మీ ముఖాన్ని ప్రక్కకు త్రిప్పుకుని సరిగ్గానే ప్రవర్తించారు" అన్నాడు.

"అదెలా?" అ నడిగింది జానకి.

"అమ్మా! కథావచకుని ముఖము చూడలేము. అతనికథను మాత్రమే వినడం జరుగుతుంది. నేను వానరుడను. పైగా నా ముఖము చూడడానికి బాగుండదు కదా! నా కథను వినడమే యోగ్యమైన విషయము".

"నువ్వెవరవు?"

"తల్లీ! నేను రామదూతను"

"దీనికి ప్రమాణమేమిటి?"

"నేను నిన్ను అమ్మా అని సంబోధిస్తున్నాను, ఇది చాలదా!"

"చాలదు. అమ్మా - అనే సంబోధన విషయములో నాకు గతానుభవం ఉంది"

"ఏ ప్రకారంగా?"

"రాక్షసులు కూడా అమ్మా! అంటారు. కానీ తర్వాత అపహసిస్తారు. అందుకే అమ్మా! అనే సంబోధనపై నాకు విశ్వాసములేదు"

దానితో హనుమంతుడు అత్యంత ఖిన్నుడై పోయాడు అతనికనులనుండి అశ్రువులు వెలువడ్డాయి. అతడు యోచించ సాగాడు. ఇంతసుదీర్ఘమైన యాత్రచేసి, నేను భక్తితో దేవిసన్నిధానానికి వచ్చానే. ఇప్పుడీమె నానుండి ప్రమాణం కోరుతున్నదే! నాదగ్గర ప్రమాణరూపంలో ఉన్న రామముద్రికను కూడ నే నీమెకు ఇచ్చేసాను. అయినా జానకీదేవి నన్ను రామదూతగా అంగీకరించడములేదే! ఇక నేను చేయ గలిగిందేమిటి? ఈమె కెలా విశ్వాసాన్ని కలిగించగలను' ' అని విచారించసాగాడు.

చిట్టచివరకతడు "అమ్మా! నేను రామభక్తుణ్ణి. అమ్మా! అనే నా సంభోధనపై మీకు విశ్వాసము కలగడములేదు. ఇప్పుడు నేనొక ప్రమాణము ఇస్తున్నాను. కరుణానిధానిపై ప్రమాణం చేసి చెబుతున్నాను. నే నాయన భక్తుణ్ణి!"

కరుణానిధాన శబ్దాన్ని ఆలకిస్తూనే సీతాదేవి అతనికి ఎదురు వచ్చింది. కరుణానిధాన సంబోధన రామునిపట్ల సీతామాత యొక్క అంతరంగ సంబోధన. మొత్తం అయోధ్యా నగరములో సీతాదేవి మాత్రమే రామచంద్రుణ్ణి అలా సంబోధిస్తుంది.

"నా ఈ రహస్యమయ సంబోధన నెరిగినవాడు అవశ్యం రామప్రభువుల అంతరంగ వ్యక్తియే అయ్యుంటా"దనుకుంది.

సీతామాతను సమ్ముఖంలో దర్శించి మారుతి ఆమె చరణార విందాలకు వందనముచేసాడు. రామదూతను, ప్రకటితుడవు కమ్మని నేను రామకథను ఆపుజేసానే - అని సీతాదేవి బాధపడసాగింది. బాధలేదు. ఈ గాధవల్లనే నా దుఃఖం దూరమైంది. ఈ కథ కొనసాగితే బాగుండునే! అనుకుంటూనే, ఆమె కథ కొనసాగడానికి ఓ ఆలోచన చేసింది. "నువ్వు రామభక్తుడవని నేను విశ్వసిస్తున్నాను. కానీ, రాముడు నరుడు, నువ్వు వానరుడవు, ఈ నరవానర సంయోగము ఎలా జరిగినది?" అని ప్రశ్నించింది.

నరవానర స్నేహాన్ని వివరించడముకోసము కథ పునః ప్రారంభమైనది. ఋష్యమూక సానువులలో రామసుగ్రీవుల కలయికవరకూ గల గాథను చెప్పి హనుమంతుడు కథను ఆపుజేసాడు.

"ఇంత కథ మాత్రమేనా!"

"ఇకపై గాథ నా సంబంధమైనది తల్లీ! నా గాథను స్వయంగా నేను చెప్పుకోలేను, దీనిని ప్రభువులే మీకు చెబుతారు."

హనుమంతుడు సీతామాతకు ప్రభుసందేశాన్ని వివరించి "అమ్మా! ప్రభువులు మీ వియోగములో దుఃఖిస్తున్నారు. ఆయన వాణిని ఆలకించండి"...

- సీతా! నీ వియోగంలో వృక్షచ్ఛాయకూడా దుఃఖాన్ని కలుగజేస్తూన్నది. శీతలపవనాలు అగ్ని సమంగా తపింప జేస్తున్నాయి. వానతుంపరులు మరిగిన నూనె బిందువులలా నాకు అనిపిస్తున్నాయి. నీ విరహంలో నేను అత్యంత దుఃఖితుడనై ఉన్నాను -

రామ విరహ విషయాలను గురించి మారుతి పలుకుతూంటే సీతాధ్దేవి "హనుమా! ప్రభువులు నన్నింతగా స్మరిస్తుంటే నన్ను తీసుకెళ్ళడానికి ఏల రావడములేదు? వారు తమ ధనుర్బాణాలను మరచిపోయారా? జయంతుణ్ణి ఆయన బ్రహ్మలోక పర్యంతము యాత్ర చేయించగలిగినవారే! అదీ మరచినారా?" అని అడిగింది.

హనుమంతుడు ఉత్తమదూత. అతడు చక్కగా బదులు పలికాడు "తల్లీ! నీ ధ్యాసలో రామప్రభువులు తను క్షత్రియుడననిగానీ, తనహస్తాలలో ధనుర్బాణా లున్నాయని గానీ స్మరించడము లేదు".//

ఆ పలుకులు విన్న జానకీదేవి ఆనందాంబుధిలో మునిగి పోయినది. రఘురాముని యావ త్సందేశాన్నీ మారుతి జానకీదేవికి వినిపించాడు. ప్రభువుల సందేశాన్ని ఆలకించి, జానకీదేవి పరమప్రసన్నురాలైంది. రామ లక్ష్మణులను స్మరించడంతో ఆమె కనుల నీరు నిండినది. అది హనుమంతుడు చూడలేకపోయాడు. "అమ్మా! ఇప్పుడే నేను లంకను సర్వనాశనం చేసి నిన్ను శ్రీరామ సన్నిధికి తీసుకువెడతాను. కానీ, ఇందుకు ప్రభువులు అనుమతించి యుండలేదు".

హనుమంతుని పలుకుల నాలకించి ఇతడు అధికాడంబరముగా మాట్లాడుతున్నాడేమో? ననిపించింది సీతాదేవికి. "హనుమా! నువ్విక్కడకు రావడమే చాలగొప్ప విషయము. సర్వులనూ అంతము చేస్తానంటున్నావు. కానీ, ఇక్కడున్న వారు సామాన్యులుకారు, ఘోర మహాభయంకర రాక్షసులు రామచంద్రులు. సమావేశ పరచియున్న వానర భల్లూకవీరులు నీకు సములా, లేక, నీకన్నా అధిక బలశాలురా?" అని ప్రశ్నించింది.

"అమ్మకు నే నెవరో, ఇంకా తెలిసినట్లు లేదే?" అని గ్రహించిన మారుతి - ఈమె నా లఘురూపాన్ని మాత్రమేగా చూసింది అనుకుంటూ - అతడు తన పాదాంగుష్ఠాన్ని పృథ్విపై అణగ ద్రొక్కాడు.

"కనక భూధరాకార శరీరా, సమరభయంకర అతి బలవీరా,'

స్వర్ణమయ సుమేరుగిరి సమంగా నిజస్వరూపాన్ని ప్రకటింప చేశాడు.

హనుమంతుని త ద్విరాడ్రూపాన్ని దర్శించి జానకీదేవి కనులు మూసుకుని - " హనుమా! ఆదిలో ఉన్నట్లుగానే ఉండు" అంది.

మారుతి పూర్వ లఘురూపంలో నిలబడ్డాడు "అమ్మా! నేను విశాల కాయుణ్ణికాదు. నా దేహము మహత్తరమైనది కాకపోయినా నీ దర్శన భాగ్యము వల్ల మహత్తరమైన దౌతుంది". "వత్సా! నువ్వు అజరుడవౌతావు. నిన్ను వార్ధక్యము ఆవహించదు" అని దీవించింది.

హనుమంతుడు స్థిత ప్రజ్ఞునివలె మౌనంగా ఉండి పోయాడు. అతని కేమీ ఆనందము కలగలేదు. ఈ ఆశీర్వాదము వల్ల హనుమంతుడు సంతసించలేదని సీతామాత గ్రహించి "నువ్వు అమరుడవౌతావు" అంది.

ఆ వరమూ హనుమంతునిపై ప్రభావాన్ని కలిగించలేదు.

సీతాదేవి పునః పలికింది - "నువ్వు గుణవంతుడ వయ్యెదవు గాక!" అని పలికినా మారుతి ఆనందించలేదు. అంత ఆమె "మారుతీ! నువ్వు అమరుడవౌతావు, అజరుడవౌతావు, గుణవంతుడవౌతావు శ్రీరామ ప్రభువులు నిన్ను విశేషంగా ప్రేమిస్తారు" అన్నది.

"రామప్రభువులు నిన్ను విశేషంగా ప్రేమిస్తారు" అన్నపలుకులు వింటూనే హనుమంతుడు అత్యంత ప్రసన్నుడయ్యాడు. అతడు సమాధి మగ్నుడయ్యాడు. ఆ స్థితి అనిర్వచనీయమైంది.

హనుమంతుడు జానకీదేవి చరణాలను పట్టుకున్నాడు. "అమ్మా! నీ ఆశీర్వాదము అమోఘమైనది నేను ధన్యుడ నయ్యాను".

✡ ✡ ✡

అనంతరం హనుమంతుడు "అమ్మా! నాకు చాలా ఆకలిగా ఉంది. నువ్వు అనుమతిస్తే నే నీతోటలోని ఫలాలు ఆరగిస్తాను"

సీత "ఫలాలు తినవద్దనను కానీ, ఫలాలు కోయవద్దు, రాలినవాటినే భక్షించు, రాక్షసు లనేకమంది ఈ వనానికి కాపలా కాస్తున్నారు. శ్రీరామచంద్రుల చరణారవిందాలను హృదయమార స్మరించి మధుర ఫలాలను భక్షించు" అంది.

మారుతి అశోకవనములో పరిభ్రమిస్తున్నప్పుడు చెట్లనిండా ఫలాలున్నాయి కాని, నేలమీద ఒక్క పండూ లేదు. "అమ్మ రాలినపండ్లనే తినుమన్నది! పండ్లు కోయరాదు. పళ్ళుకోస్తే అమ్మ ఆదేశాన్ని అతిక్రమించినట్లౌతుంది. ఇప్పుడేమి చేసేది" అనుకుంటున్న అతనికి ఓ ఉపాయము తట్టింది. ఒక్కొక్క చెట్టునే ఊడబెరకసాగాడు చెట్లను ఊపడంతో పళ్ళు నేలమీద పడసాగాయి. రాలిన పళ్ళను అప్పుడు తినసాగాడు దానితో బాటు " అమ్మా! నేను నీ ఆజ్ఞానుసారమే పళ్ళను తింటున్నాను" అనసాగాడు.

వృక్షాలు వానరులకు నివాసస్థానాలు కదా! ఫలాలు వారికి భోజన వస్తువులు కదా! అట్టి దశలో మారుతి చెట్టును ఎందుకు పీకసాగాడు అన్న ప్రశ్న ఉదయిస్తుంది.

ప్రథమ దృష్ట్యా వానరస్వరూపంలో మారుతి. వానర స్వభావాను సారం చెట్లనూ, కొమ్మలనూ ఊపడం విరగ్గొట్టడమే చేసాడు. కానీ మారుతి సామాన్య వానరుడా? అతడు, " బుద్ధిమతాం వరిష్టం" బుద్ధిమంతులలోనే సర్వశ్రేష్ఠుడు. అయితే అతడు వృక్షాలను ఎందుకు ఊడబెరికాడు? తులసీ దర్శనంలో 'మోహవిడపి' శబ్దం వచ్చింది. హనుమంతుని వంటి మహాయోగి భక్తితో మాతకు సమర్పితుడై 'మోహవిటపి'ని నాశనం చేస్తున్నాడు.

వృక్షాలను ఊడబెరకడానికి మరో కారణం ఉంది, పళ్ళు తింటున్నా అతనికి సీతామాత దర్శనమౌతూ ఉండాలి. కనుక, సీతా మాతృసందర్శనంలో విఘ్నంగా నిలచిన వృక్షాలను అతడు ఊడబెరికి విసిరేసాడు.

హనుమ త్కథన మేమంటే - భక్తిపరమార్థ సాధనలో నిక్షేపాన్ని కలిగించే తత్వాలను నాశనం చెయ్యాలి. ప్రహ్లాదుడు తండ్రితోనూ, ధ్రువుడుతల్లితోనూ, విభీషణుడు సోదరునితోనూ, మీరాబాయి

కుటుంబ సభ్యులతోను సంబంధాన్ని తెంచుకున్నారు. నయనాలు విక్షేపాన్ని కలిగిస్తున్నాయని తలచి సూరదాసు మహాకవి తన నేత్రాలను ఊడబెరికేసుకున్నాడు.

గోస్వామి భావమేమంటే భక్తికి ఆటంకాన్ని కలిగించే వాటితో గల సంబధాన్ని దూరం చేసుకోవాలి.

మారుతి చెట్లను విరుగగొడుతూ ఫలాలను భక్షిస్తుండడం చూసి రక్షకభటులైన రాక్షసులు పరుగెత్తుకువచ్చి హనుమంతుణ్ణి బాధించాలని ప్రయత్నించారు. అలాంటి రాక్షసులందరినీ మారుతి సంహరించాడు. హతశేషులు భయభీతులై రావణుని దర్బారులో ఫిర్యాదు చేసారు.

"ప్రభూ! వానరుడొక డెవడో వచ్చి అశోకవనాన్ని విధ్వంసం చేసాడు".

కుపితుడైన రావణుడు పంపిన అసంఖ్యాక రాక్షస వీరులందరినీ మారుతి సంహరించేస్తాడు. దానితో ఆ రాక్షసరాజు పరాక్రమశాలియైన అక్షయకుమార నామక సుతుణ్ణి పంపాడు. మారుతి ఓ వృక్ష ప్రహారంతో వాణ్ణీ అంతం చేసేసి, ఉచ్చైస్వరంతో గర్జించాడు.

ఈ వార్త రావణునికి అందడంతో అతడు తన జ్యేష్ఠ పుత్రుడైన ఇంద్రజిత్తుని పంపాడు. హనుమంతునికీ ఇంద్రజిత్తుకూ మధ్య ఘోరయుద్ధం జరిగింది. తలచుకుంటే హనుమంతుడు ఇంద్రజిత్తును సంహరించగలడు. వినయ పత్రికలలో వర్ణించిన ప్రకారంచూస్తే ఇంద్రజిత్తు"కాముడు" హనుమంతుడు బ్రహ్మచారి. బ్రహ్మచారికి కామశమనం విశేష విషయం కాదు.

ఇంద్రజిత్తు యొక్క యుద్ధ పద్ధతి విశేషమేమంటే అత డెక్కడ యుద్ధం చేసినా వైరివీరులను బంధించేవాడు కామప్రవృత్తి సదా బంధనకార్యాన్నే కొనసాగిస్తూంటుంది.

రావణు డెవరినీ బంధించడు. అత డందరినీ అంతం చేస్తుంటాడు. అతడు మోహస్వరూపుడు. మోహం ఆ స్వరూపులను అంతం చేస్తుంటుంది.

కుంభకర్ణు డెవరినీ బంధించడు. అంతం చెయ్యడు. అత డందరినీ మింగివేయడమే. అది అహంకార కార్యము.

అశోకవాటికలో ఇంద్రజిత్తు ద్వారా మారుతి బంధించ బడడమనే ఘట్టం రామచరిత మానసలో బహుసుందరంగా వర్ణించబడింది. కైలాసశిఖరంపై సుఖాసీనుడైన శంకర భగవానుడు ఈ ప్రసంగాన్ని వర్ణిస్తూ "భవానీ! హనుమంతుడు బంధనంలోకి వచ్చాడు." అంటాడు.

"స్వామీ! నిజంగానే మారుతి బంధించబడ్డాడా?."

"దేవీ! ఎవరినామస్మరణ మాత్రంచే జ్ఞానుల జననమరణ బంధనాలను ఖండించి వేస్తుంటాడో ఆరామదూత బంధనాలలోకి వస్తాడా? హనుమంతుడు ప్రభుకార్యాన్ని సాధించడానికి బంధనాలను అంగీకరించాడు. అంతే".

ఇంద్రజిత్తును హనుమంతుని ద్వారా కాకుండా లక్ష్మణుని ద్వారా అంతంచేయించడం జరుగుతుంది. లక్ష్మణుడు గృహస్థాశ్రమ వాసి. ఊర్మిళాదేవికి భర్త. గృహస్థుద్వారా కామశమనంతరగడం అత్యంత మహత్వపూర్ణ విషయం.

ఇంద్రజిత్తు మారుతిపై బ్రహ్మాస్త్రాన్ని సంధానము చేసాడు. మూర్ఛితుడై పడియున్న మారుతిని అతడు నాగపాశ బద్ధుణ్ని చేసాడు. ఇంద్రజిత్తు హనుమంతుని బంధించి రావణుని ఆస్థానములో నిలబెట్టాడు.

హనుమంతుని చూసి రావణుడు- "నువ్వెవరవు? పళ్ళు ఎందుకు తిన్నావు? చెట్లను ఎందుకు విరుగగొట్టావు? నా రాక్షసులను ఎందుకు సంహరించావు?" అని అడిగాడు.

"నేను రామదూతను. ఆకలితో ఉన్నాను.కనుక పళ్ళు తిన్నాను. ఫలపుష్పాదులను నువ్వు సృష్టించలేదు. వీటన్నింటినీ సృష్టించినవాడు రామప్రభువే. వీటిపై నీకెంత అధికారము ఉన్నదో నాకూ అంతే." అన్నాడు హనుమ. //

"బాగుంది. మరైతే చెట్లను ఎందుకు నాశనము చేసావు ?" తిరిగి ప్రశ్నించాడు - రావణాసురుడు.

"నేను వానరుడను, తత్స్వభావానుసారము చెట్లను ధ్వంసము చేసాను."

"కానీ, రాక్షసులను ఎందుకు అంతము చేసావు?'

"నేను నా అంతగా ఎవరినీ అంతము చెయ్యలేదు. నన్ను చంపాలని వచ్చినవారే నా చేతులలో మరణించారు.

రావణా ! నా మాటలు విని సీతామాతను శ్రీరామచంద్రు లకు అప్పగించు."

ఆ పలుకులు విన్న రావణుడు - ఆ వానరాన్ని వధించమని రాక్షసులను ఆదేశించాడు.

రాక్షస మూకలు కత్తులు ధరించి మారుతిని వధించ బోతూండగా విభీషణుడు లేచి వినయంగా - "దూతను వధించడము రాజనీతి సమ్మతించిన విషయంకాదు, మరేశిక్షనైనా విధించండి ప్రభూ !" అన్నాడు.

విభీషణుని వచనాలు రావణునికి నచ్చాయి. "వాలమంటే వానరాలకు అత్యంత ప్రీతిపాత్రమైనది. ఇతని వాలానికి ఘృతతైలాదులను పోసిన గుడ్డలుచుట్టి నిప్పును ముట్టించండి. తోకలేని ఈ కోతిని చూసి వీని ప్రభువు కూడా పరాభవాన్ని చిత్తగిస్తాడు."

హనుమంతుని వాలాన్ని దగ్ధం చెయ్యాలన్న నిర్ణయం జరిగింది.

సజ్జనుని వచన మేమంటే - వానరాలకి వాలంమీద మమకారమైతే, నరుడికి ముక్కుమీద - అంటే ప్రతిష్ఠమీద మమకారము ఉంటుంది. ఎవరికైనా కష్టం కలిగించదలిస్తే వాని మమకారము మీద దెబ్బకొట్టు.

మారుతి తన వాలాన్ని లంకానగరములో ఉన్న ఘృతతైలాదులు పూర్తిగా అయిపోయేటంతటి విశాలముగా పెంచేశాడు. నగరములోని వస్త్రాలన్నీ అయిపోయాయి.

తోకకు గుడ్డలుచుట్టి రాక్షసులు హనుమంతుని లంకా నగరమంతా తిప్పారు. ఆ వింతను చూడాలని నగరవాసులంతా వచ్చారు. వికటాట్టహాసాలు చేయసాగారు.

బంధితుడై యున్న హనుమంతుణ్ణి ప్రజలు డోళ్ళు వాయిస్తూ, అపశబ్దాలు పలుకుతూ, వ్యంగ్యముగా వ్యవహరిస్తూ తన్న సాగారు కూడా.

మారుతిని నగరమంతా త్రిప్పి రాక్షసులు అతణ్ణి సాగరతీరానికి తీసుకుపోయారు. అతనితోకకు నిప్పు ముట్టించారు. దానితో మారుతి ఎగిరి పర్వత శిఖరం ఎక్కాడు వాలం దగ్ధమై లంకానగరములో యధాతథంగా ఉండిపోతే త్రిజట స్వప్నం వృధా ఔతుందని గ్రహించాడు. రెండవది లంకానగరములో అగ్నికి లోటుందని భావించి - తన రాకవల్ల కూడ అగ్ని స్వల్పముగా ఉన్నదన్న లోటు తీరాలని ఇంటింటికీ విశేషముగా అగ్నిని అందించాలని నిశ్చయించుకున్నాడు.

రామాజ్ఞలేనిదే ఈ పని ఎలా చేయడమా ? అనుకున్నాడు. వెళ్ళి రావాలంటే అత్యధిక విలంబన మౌతుంది.

అదే సమయంలో రామప్రభు హృదయంలో స్పందన కలిగింది. అతను లక్ష్మణునితో "సౌమిత్రీ ! మన హనుమంతుడు లంకాదహనానికి

అనుమతిని కోరుతున్నాడు దూతను పంపడానికి అవకాశమేలేదు" - అన్నాడు.

అందువల్ల రామప్రభువు 49 వాయువులను ప్రేరేపించి హనుమంతుని కర్ణంలో లంకాదహనానికి తన అనుమతిని వినిపించం డన్నాడు.

రామచంద్రుని ప్రేరణానుసారం 49 వాయువులూ బయలు దేరాయి అవి హనుమంతుని కర్ణకుహరాలలో రామచంద్రుల ఆదేశాన్ని వినిపించాయి.

హనుమంతుడు భయంకరంగా గర్జించి స్వస్వరూపాన్ని ఆకాశ పర్యంతం విస్తరింపచేశాడు. అంతే, స్వల్ప కాల వ్యవధిలోనే లంకనంతనూ దగ్ధం చేసేశాడు. అత న్నెవరూ వారించలేక పోయారు. వేధించనూ లేకపోయారు.

ఏ యే గృహాలనుండి ఘృత, తైల, వస్త్రాదులు వచ్చాయో ఆయా గృహాలన్నీ అగ్నిహోత్రునికి ఆహుతి అయిపోయాయి. విభీషణుని మందిరమునుండి సామానేదీ రాలేదు కనుక అది చెక్కు చెదరలేదు రెండవది హనుమంతుడు విభీషణుని "సోదరా!" అని సంబోధించాడు. సోదర బాంధవ్య నిర్వహణ జరిగినది.

లంకా దహనము చేసి హనుమంతుడు సాగరములో మునిగాడు. వాలాగ్నిని శాంతింపజేసుకున్నాడు. సాగర స్నానముచేసి శ్రమను దూరము చేసుకున్నాడు. సూక్ష్మరూపాన్ని ధరించి సీతామాత సమ్ముఖములో చేతులు జోడించి నిలచాడు.

"హనుమా! లంకకు నిప్పు అంటుకుందా ? విపరీత జ్వాలలు లేస్తున్నాయే ? ఇదంతా ఏమిటి ?"

"అమ్మా! పెద్ద నగరము! ఏదో కోలాహలము కొనసాగుతూనే

ఉంటుంది. మీ రేమీ విచారించవలసిన పనిలేదు."

"లేదుహనుమా ! ఇలా ఎన్నడూ జరగలేదు నువ్వు వచ్చిన తరువాతనే జరిగినది."

"కోపగించనంటే చెబుతానమ్మా ! మాతా ! ఇదంతా నీ ఈ కుమారుని పరాక్రమమే."

"నీ పరాక్రమమమా ?"

"తల్లీ ! ఇందులో ఆశ్చర్యపడవలసిన దేముంది? ఇదంతా ప్రభులీలలలో ఒక భాగము మాత్రమే."

జరిగిన కథనంతా చెప్పి సీతామాతకు ప్రణమిల్లి - "అమ్మా లంకదగ్ధమై పోతున్నప్పుడు నాకు ఓ విచారము కలిగింది."

"ఏమిటి ?"

"అగ్నిజ్వాలలు అశోకవన పర్యంతము వచ్చేస్తాయేమో నన్నంత ప్రచండముగా ఉన్నాయి."

"హనుమా ! నువ్వింత పొరపాటు నెందుకు భావించావు?"

"ఏమి పొరపాటమ్మా ?"

"అగ్ని నాకు బహుదూరములో ఉంది కానీ, నీ శరీరముమీదనే నిప్పు ఉంది. జ్వలించే నీ వాలాగ్ని ప్రభువులు నీకే మాత్రము వేదన కలిగించకుండా ఉంచగా, లంకాగ్నిని నా దగ్గరకు రానిస్తారా ?"

హనుమంతుని మనస్సు సమాధానపడింది. సీతా భగవతి చరణాలకు ప్రణమిల్లి అతడు పలికాడు "అమ్మా ! నేను తిరిగి వెళ్ళుచున్నాను. ప్రభువులు అనుమతించలేదు-లేకుంటే పనులన్నీ చక్కబెట్టి నేను నిన్ను వెంట తీసుకువెళ్ళేవాడను, అమ్మా ! నేను దృఢవిశ్వాస పూర్వకముగా చెబుతున్నాను. మాసంగడువులోగా మేమంతా వస్తాము.

మాతా! గుర్తు నిమిత్తం ప్రభువులు అంగుళీయకాన్నిచ్చినట్లుగా మీరు కూడా ఏమైనా అనమాలు నివ్వండి".

తన చూడామణినితీసి జానకీమాత హనుమంతుని చేతికి ఇచ్చింది.

ఈ ప్రసంగాన్ని మానసకారుడు వర్ణిస్తూ - హనుమంతుని ప్రస్తావనవేళలో సీతామాతవిలపిస్తూ-"హనుమా! ఏకమాత్రాధారుడవుగా నువ్వు నాకు దొరికావు. నీ రాకతో నాకు ధైర్యము కలిగింది. శాంతి లభించింది. ఇప్పుడు నువ్వు మరలిపోవడంతో ఆ రాత్రులనే అనుభవించాలి - నా పరిస్థితి చూసావు గదా ! అధికముగా నేను చెప్పేదేముంది ? నా స్మరణ గురించి ప్రభువులకు వేరే చెప్పనవసరం లేదు. నా విషయమై వారు పడుతూన్న వేదనను గురించి నువ్వు చెప్పావుకదా ! జయంతుని వృత్తాంతాన్ని నువ్వు వారికి వివరించి, మీరు క్షత్రియులనీ, మీ కరకమలాలలో ధనుర్బాణా లున్నాయనీ నామాటగా తెలియచెప్పు. మరోమాటకూడ చెప్పు. నెలరోజులకుగాని ప్రభువులు రాకపోతే నేను సజీవముగా వారికి లభించను" అంటూన్న ఆమె నేత్రాలు నీటితో నిండిపోయాయి.

అనేకమార్లు మాతృచరణాలకు ప్రణమిల్లి మారుతి సెలవు తీసుకున్నాడు. హనుమంతుని యాత్ర సార్ధకమైంది.

సాగర తీరము లోని శిఖరాన్నధి రోహించి మారుతి భయంకరముగా సింహగర్జన చేసాడు. అమోఘ రామబాణ సమ వేగముతో ఒక్క గెంతు గెంతి ప్రయాణోన్ముఖుడయ్యాడు.

సాగరతీరములో అతని సహచరు లందరూ అతని రాకకై నిరీక్షిస్తున్నారు. హనుమ దాగమనంతో వారునాట్యం చెయ్యసాగారు. జయజయ ధ్వానాలు పలికారు. అందరికీ మారుతి చూడామణిని చూపించాడు. జరిగిన కధనంతా చెప్పాడు. తరువాత అందరికందరూ సుగ్రీవ సన్నిధికి వచ్చారు. సుగ్రీవునికి ప్రణమిల్లి వానరులిలా పలికారు.

"ప్రభూ ! మనందరికార్యాన్నీ మారుతి ఏకమాత్రుడుగా సాధించుకు వచ్చాడు. మన ప్రాణాలను కాపాడాడు. అతడే లేకపోతే మేము సజీవముగా ఉండేవారము కాదు"

తరువాత, సుగ్రీవ సహితులై సర్వులూ శ్రీరామసన్నిధి చేరారు. ప్రభు చరణాలకు వినయముగా ప్రణమిల్లి, మారుతి, మాతృసందేశాన్ని వినిపించాడు. జానకీ దేవి దుఃఖస్థితిని గ్రహించిన రామచంద్రుని నేత్రాలు కన్నీటితో నిండిపోయాయి.

"మనసా వాచా కర్మణా త్రికరణశుద్ధిగా నన్నే నమ్ముకుని ఉన్నవారికి ఎన్నడూ కలలో కూడ విపత్తులు రావు" అన్నాడు.

త త్సమయంలో మారుతి చక్కగా అంటాడు "ప్రభూ! నిన్ను స్మరించకుండా ఉండడంకంటే జీవునకు విపత్తి వేరే ఏముంటుంది?'

"స్వామీ ! విశేషముగా చెప్పను. నా తల్లికి సంబంధించిన దుఃఖాలను ఆ భూపుత్రి మాత్రమే సహించగలదు. ఇంత మాత్రం అర్థం చేసుకోండి. ఇంక ఎంతమాత్రం ఆలస్యం చెయ్యరాదు. మీరు పరిశ్రమించాలంటే నాకు అనుజ్ఞ నివ్వండి. - రావణ కులములో తర్పణాలీయదగిన వాడెవడూ శేషించకుండా చేస్తాను" అంటూన్న అతని నేత్రాలలో ఆవేశము గోచరించింది. హనుమంతుణ్ణి హృదయమునకు హత్తుకుని రామచంద్రుడు - 'మారుతీ నేను నీ రుణవిముక్తుడను కాజాలను' అంటాడు. జీవునికి ఇంతకంటే ఏమి కావాలి ?

హనుమంతుడు భగవచ్చరణాలపై వాలిపోయాడు. భగవానుడు తన వరదహస్తాన్ని మారుతి మస్తకం మీద ఉంచాడు. రామప్రభువు మారుతి మస్తకంపై నిజహస్త ముంచగానే కథను చెబుతూన్న శంకరుడు సమాధిగతుడై పోయాడు.

✡ ✡ ✡

'ప్రభూ ! ఇక ఆలసించకండి. యుద్ధ సన్నాహం చెయ్యండి' అన్నాడు మారుతి. సుగ్రీవుడు సైన్యాన్ని సిద్ధం చేసాడు. సైన్యసమేతుడై రామచంద్రుడు సాగరతీరము చేరాడు.

సాగరానికి అభిముఖంగా రామ సైన్యాలు వచ్చి ఉన్నాయన్న వార్త రావణునికి అందింది. "ఇప్పుడు మనం ఏమి చెయ్యా"లని అతడు మంత్రుల నడిగాడు. మంత్రు లతణ్ణి ప్రశంసించారు. సీతను తిరిగి రామునికి అప్పగించుమని పలికిన విభీషణుని రావణుడు కాలితో తన్నాడు. "నాకు నీ అవసరం లేదు. నువ్వు ఆ తపస్విదగ్గరకే పో" అన్నాడు.

విభీషణుడు రావణుని పరిత్యజించి, శ్రీరామ సన్నిధికి వచ్చి శరణు వేడుతాడు. రామచంద్రుడు విభీషణునికి శరణిస్తాడు. అంత విభీషణుడు - "స్వామీ ! ఆదిలో వాసనలుండేవి కానీ, నీ దర్శన మాత్రంచే అవన్నీ నశించి పోయాయి. ఇక తమ పవిత్ర భక్తి మీరి మనస్సు దేనినీ కోరడంలేదు" అన్నాడు. భగవానుడు సాగరజలాలను తెప్పించి విభిషణుణ్ణి లంకా రాజ్యానికి రాజుగా అభిషిక్తుని చేశాడు. జీవుడు భగవానునితో 'నాకే కోరికాలే'దని చెప్పగలిగిననాడు పరమాత్మ అట్టివానికి సర్వాన్నీ ప్రసాదిస్తాడు, విభీషణుడు భగవంతునివా డయ్యాడు.

భగవానుడు సుగ్రీవ విభీషణులను ప్రశ్నించాడు - మధ్యలో వచ్చే సాగరాన్ని ఎలాదాటేది ? అని. త్రిరాత్ర దీక్షతో ఉపాసించి ప్రార్థించమని విభీషణుడు సలహా ఇచ్చాడు. సాగరతీరంలో రామప్రభువు త్రిరాత్ర దీక్షలో కూర్చుని ప్రార్థించాడు. సాగరుడు దారికి రాలేదు.

"లక్ష్మణా ! ధనుర్బాణాలు తీసుకురా, సాగరుడు ఇలా దారికి వచ్చేటట్టులేడు" అని లక్ష్మణునితో పలికి రామచంద్రుడు శర సంధానం చెయ్యగా సాగరములో జ్వాలలు లేచాయి.

ముత్యాల పళ్ళెరంతో సాగరుడు రామచంద్రుని శరణు వేడాడు. "ప్రభూ ! నీ సైన్యంలో నల నీల నామాలతో వానరు లిద్దరున్నారు. వారి హస్త స్పర్శ మాత్రంచే రాళ్ళు నీళ్ళపై తేలుతాయి! తద్వారా మీరు సేతు నిర్మాణము చెయ్యండి, నేను సహకరిస్తాను" అంటూ భగవంతుణ్ణి ప్రార్థించి సముద్రుడు స్వస్థానానికి వెళ్ళిపోయాడు.

"ఈ రామగాథను గానం చేసేవారు, ఆలకించే వారు నౌక లేకుండానే భవసాగరాన్ని తరిస్తారు" అని ఆశీర్వదించి గోస్వామి సుందరకాండను పూర్తి చేశాడు.

## శ్రీరామ జయరామ జయ జయ రామ

# ఆంజనేయ ప్రార్థన

పున్నాగవరాళి - రాగము

అంజనానందన నమోనమో - అసురాక్రందన నమోనమో ॥
రామస్యందన నమో నమో - వానర నందన నమోనమో
మారుత నందన - జయహనుమాన్
మారుతిరాయా వాయుపుత్ర - ఆంజనేయా బలభీమా ॥
బలభీమ బలభీమ వాయుపుత్ర బలభీమ
మారుతి రాయా బలభీమా - భజనా శ్రీరామా ప్రేమా ॥
సద్గుణవంతా హనుమంతా - అతిబలవంతా ధీమంతా
మారుతనందన నమో నమో - వానరనందన నమోనమో ॥
జయజయరాం జయ్‌జయ్ హనుమాన్
జయ హనుమాన్ జయ హనుమాన్
జయ జయ హనుమా జయహనుమా
శాంతి దాంతి భూషణాయ నమ ఆంజనేయ
మోహ బంధ ఛేదనాయ నమ ఆంజనేయ

సర్వదేవ వందితాయ నమ ఆంజనేయ
సూర్యబింబ భక్షకాయ నమ ఆంజనేయ
శత్రు గర్వ శోషణాయ నమ ఆంజనేయ
సర్వలోక కీర్తిదాయ నమ ఆంజనేయ
సుప్రసన్న వీక్షణాయ నమ ఆంజనేయ
భానుశిష్య భూషణాయ నమ ఆంజనేయ
భానుపుత్ర భాగ్యదాయ నమ ఆంజనేయ
అష్టసిద్ధి సంభృతాయ నమ ఆంజనేయ
అంజనా తపఃఫలాయ నమ ఆంజనేయ
ఆత్మయోగ తత్పరాయ నమ ఆంజనేయ
గ్రామశాంతి కారణాయ నమ ఆంజనేయ
వార్ధిసేతు బంధనాయ నమ ఆంజనేయ
భానువంశ రక్షణాయ నమ ఆంజనేయ
గూఢకార్య సాధకాయ నమ ఆంజనేయ
సర్వబంధ మోచకాయ నమ ఆంజనేయ
మాయమంత్రభంజనాయ నమ ఆంజనేయ
రాగరోగఖండనాయ నమ ఆంజనేయ
నిత్యశుద్ధ మానసాయ నమ ఆంజనేయ
దాసతాపనాశకాయ నమ ఆంజనేయ
బ్రహ్మహత్య హారకాయ నమ ఆంజనేయ
శాకినీ విఖండనాయ నమ ఆంజనేయ
సర్వశాస్త్ర పారగాయ నమ ఆంజనేయ
దైత్యమాయనాశకాయ నమ ఆంజనేయ
వీతరాగ రూపకాయ నమ ఆంజనేయ
మాయమంత్రమర్దనాయ నమ ఆంజనేయ
రామభక్త వత్సలాయ నమ ఆంజనేయ
వేదశాస్త్ర పండితాయ నమ ఆంజనేయ
దుష్టబుద్ధి నాశకాయ నమ ఆంజనేయ

సత్యధీ పరాక్రమాయ నమ ఆంజనేయ
నిత్యముక్త మానసాయ నమ ఆంజనేయ
రామచంద్ర సేవకాయ నమ ఆంజనేయ
వజ్రదేహ పంజరాయ నమ ఆంజనేయ
శ్రీపరేశ సేవకాయ నమ ఆంజనేయ
దైవకార్య పోషకాయ నమ ఆంజనేయ
సీతాదుఃఖనాశకాయ నమ ఆంజనేయ
లంకాపుర దాహకాయ నమ ఆంజనేయ
భీమగర్వ దాహకాయ నమ ఆంజనేయ
రామచంద్ర సేవకాయ నమ ఆంజనేయ
రక్తవస్త్రధారణాయ నమ ఆంజనేయ
క్షుద్రదేవతాంతకాయ నమ ఆంజనేయ
రామనామ భావనాయ నమ ఆంజనేయ
గోష్పదీకృ తార్ణవాయ నమ ఆంజనేయ
సర్వరోగ హారకాయ నమ ఆంజనేయ
పాపకర్మ భంజ నాయ నమ ఆంజనేయ
రామసత్కథా బుధాయ నమ ఆంజనేయ
సర్వదుఃఖ నాశకాయ నమ ఆంజనేయ
సత్యవాఙ్మహోన్నతాయ నమ ఆంజనేయ
దేవలోక వందితాయ నమ ఆంజనేయ
రామపాద సేవకాయ నమ ఆంజనేయ
రామరూప పూజితాయ నమ ఆంజనేయ
కామరూప ధారణాయ నమ ఆంజనేయ
రక్తమాల్య భూషణాయ నమ ఆంజనేయ
డాకినీ గ్రహాంతకాయ నమ ఆంజనేయ
లక్ష్మీకాంత రమణాయ నమ ఆంజనేయ

రామదూత హనుమాన్‌కి జై
పవనసుత హనుమాన్‌కి జై

(ప్రార్థనా తరంగిణి నుండి)

శ్రీరస్తు

# ఆంజనేయ సహస్ర నామావళిః

(ప్రతి నామముకు ముందు 'ఓం', చివర 'నమః' అనియు చదువుకోవలెను.)

ఓం హనుమతే నమః
శ్రీ ప్రదాయ
వాయుపుత్రాయ
రుద్రాయ
అనఘాయ
అజరాయ
అమృత్యవే
వీరవీరాయ
గ్రామవాసాయ
జనాశ్రయాయ 10
ధనదాయ
నిర్గుణాయ
శూరాయ
వీరాయ
నిధిపతయే
మునయే
పింగాక్షాయ
వరదాయ
వాంగ్మినే
సీతాశోకవినాశకాయ 20
శివాయ
ఓం శర్వాయ నమః
పరస్మై
అవ్యక్తాయ
వ్యక్తావ్యక్తాయ
ధరాధరాయ
పింగకేశాయ
పింగరోమ్ణే
శ్రుతిగమ్యాయ
సనాతనాయ 30
అనాదయే
భగవతే
దేవాయ
విశ్వహేతవే
జనాశ్రయాయ
ఆరోగ్యకర్త్రే
విశ్వేశాయ
విశ్వనాథాయ
హరీశ్వరాయ
భర్గాయ 40
రామాయ
రామభక్తాయ
ఓం కల్యాణాయ నమః
ప్రకృతిస్థిరాయ
విశ్వంభరాయ
విశ్వమూర్తయే
విశ్వాకారాయ
విశ్వపాయ
విశ్వాత్మనే
విశ్వసేవ్యాయ 50
విశ్వాయ
విశ్వహరాయ
రవయే
విశ్వచేష్టాయ
విశ్వగమ్యాయ
విశ్వధ్యేయాయ
కళాధరాయ
ప్లవంగమాయ
కపిశ్రేష్ఠాయ
జ్యేష్ఠాయ 60
విద్యావనేచరాయ
బాలాయ
వృద్ధాయ

ఓం యువాయ నమః
తత్త్వాయ
తత్త్వగమ్యాయ
సుఖాయ
అజాయ
అంజనాసూనవే
అవ్యగ్రాయ 70
గ్రామశాంతాయ
ధరాధరాయ
భూర్భువస్స్వర్లోకాయ
మహర్లోకాయ
జనోలోకాయ
తపసే
అవ్యయాయ
సత్యాయ
ఓంకారగమ్యాయ
ప్రణవాయ 80
వ్యాపకాయ
అమలాయ
శివాయ
ధర్మప్రతిష్ఠాత్రే
రామేష్టాయ
ఫల్గునప్రియాయ
గోష్పదీకృతవారాశయే
పూర్ణకామాయ
ధరాపతయే

ఓం రక్షోఘ్నాయ నమః 90
పుండరీకాక్షాయ
శరణాగతవత్సలాయ
జానకీప్రాణదాత్రే
రక్షఃప్రాణాపహారకాయ
పూర్ణసత్త్వాయ
పీతవాససే
దివాకరసమప్రభాయ
ద్రోణహర్త్రే
శక్తినేత్రే
శక్త్యై 100
రాక్షసమారకాయ
రక్షోఘ్నాయ
రామదూతాయ
శాకినీజీవహారకాయ
భుభుక్కారహతారాతి
గర్వాయ
పర్వతభేదనాయ
హేతుమతే
ప్రాంశుబీజాయ
విశ్వభర్త్రే
జగద్గురవే 110
జగత్త్రాత్రే
జగన్నాథాయ
జగదీశాయ
జనేశ్వరాయ

ఓం జగత్పిత్రే నమః
హరయే
శ్రీశాయ
గరుడస్మయభంజనాయ
పార్థధ్వజాయ
వాయుపుత్రాయ 120
అమితపుచ్ఛాయ
అమితప్రభాయ
బ్రహ్మపుచ్ఛాయ
పరబ్రహ్మణే
పుచ్ఛాయ
రామేష్టాయ
సుగ్రీవాదియుతాయ
జ్ఞానినే
వానరాయ
వానరేశ్వరాయ 130
కల్పస్థాయినే
చిరంజీవినే
ప్రసన్నాయ
సదాశివాయ
సన్మతయే
సద్గతయే
భుక్తిముక్తిదాయ
కీర్తిదాయకాయ
కీర్త్యై
కీర్తిప్రదాయ 140

ఓం సముద్రాయ నమః
శ్రీప్రదాయ
శివాయ
ఉదధిక్రమణాయ
దేవాయ
సంసారభయనాశనాయ
వార్ధిబంధనకృతే
విశ్వజేత్రే
విశ్వప్రతిష్ఠితాయ
లంకారయే 150
కాలపురుషాయ
లంకేశ గృహభంజనాయ
భూతావాసాయ
వాసుదేవాయ
వసవే
త్రిభువనేశ్వరాయ
శ్రీరామదూతాయ
కృష్ణాయ
లంకాప్రాసాదభంజనాయ
కృష్ణాయ 160
కృష్ణస్తుతాయ
శాంతాయ
శాంతిదాయ
విశ్వపావనాయ
విశ్వభోక్త్రే
మారీచఘ్నాయ

ఓం బ్రహ్మచారిణే నమః
జితేంద్రియాయ
ఊర్ధ్వగాయ
లాంగూలినే 170
మాలినే
లాంగూలహతరాక్షసాయ
సమీరతనూజాయ
వీరాయ
వీరమారాయ
జయప్రదాయ
జగన్మంగళదాయ
పుణ్యాయ
పుణ్యశ్రవణకీర్తనాయ
పుణ్యకీర్తయే 180
పుణ్యగతయే
జగత్పావనపావనాయ
దేవేశాయ
జితరోధాయ
రామభక్తివిధాయకాయ
ధ్యాత్రే
ధ్యేయాయ
భగాయ
సాక్షిణే
చేతసే 190
చైతన్యవిగ్రహాయ
జ్ఞానదాయ

ఓం ప్రాణదాయ నమః
ప్రాణాయ
జగత్ప్రాణాయ
సమీరణాయ
విభీషణప్రియాయ
శూరాయ
పిప్పలాశ్రయ సిద్ధిదాయ
సుహృదే 200
సిద్ధాశ్రయాయ
కాలాయ
కాలభక్షకభర్జితాయ
లంకేశనిధనాయ
స్థాయినే
లంకాదాహకాయ
ఈశ్వరాయ
చంద్రసూర్యాగ్నినేత్రాయ
కాలాగ్నయే
ప్రళయాంతకాయ 210
కపిలాయ
కపీశాయ
పుణ్యరాశయే
ద్వాదశరాశిగాయ
సర్వాశ్రయాయ
అప్రమేయాత్మనే
రేవత్యాదినివారకాయ
లక్ష్మణప్రాణదాత్రే

ఓం సీతాజీవనహేతుకాయనమః
రామధ్యేయాయ 220
హృషీకేశాయ
విష్ణుభక్తాయ
జటినే
బలినే
దేవారిదర్పహన్త్రే
హోత్రే
కర్త్రే
హర్త్రే
జగత్ప్రభవే
నగర గ్రామపాలాయ 230
శుద్ధాయ, బుద్ధాయ
నిరంతరాయ
నిరంజనాయ
నిర్వికల్పాయ
గుణాతీతాయ
భయంకరాయ
హనుమతే
దురారాధ్యాయ
తపస్సాధ్యాయ 240
అమరేశ్వరాయ
జానకీఘనశోకోత్థతాపహర్త్రే
పరాత్పరాయ
వాఙ్మయాయ
సదసద్రూపాయ

ఓం కారణాయ నమః
ప్రకృతేఃపరాయ
భాగ్యదాయ
నిర్మలాయ. నేత్రే 250
పుచ్ఛలంకావిదాహకాయ
పుచ్ఛబద్ధయాతుధానాయ
యాతుధానరిపుప్రియాయ
ఛాయాపహారిణే
భూతేశాయ
లోకేశాయ
సద్గతి ప్రదాయ
ప్లవంగ మేశ్వరాయ
క్రోధాయ
క్రోధసంరక్తలోచనాయ260
క్రోధహన్త్రే, తాపహన్త్రే
భక్తాభయవరప్రదాయ
భక్తానుకంపినే
విశ్వేశాయ
పురుహూతాయ
పురందరాయ
అగ్నయే
విభావసవే
భాస్వతే 270
యమాయ
నిర్ ఋతయే
వరుణాయ
వాయుగతిమతే

ఓం వాయవే నమః
కౌబేరాయ
ఈశ్వరాయ
రవయే
చంద్రాయ
కుజాయ 280
సౌమ్యాయ
గురవే
కావ్యాయ
శనైశ్చరాయ, రాహవే
కేతవే, మరుతే
హోత్రే, ధాత్రే
హర్త్రే 290
సమీరజాయ
మశకీకృతదేవారయే
దైత్యారయే
మధుసూదనాయ
కామాయ, కపయే
కామపాలాయ
కపిలాయ
విశ్వజీవనాయ
భాగీరథీపదాంభోజాయ300
సేతుబంధవిశారదాయ
స్వాహాయ, స్వధాయ
హవిషే, కవ్యాయ
హవ్యకవ్యప్రకాశకాయ
స్వప్రకాశాయ
మహావీరాయ, లఘవే

ఓం అమితవిక్రమాయనమః 310
ప్రడ్డీనోడ్డీనగతిమతయే
సద్గతయే
పురుషోత్తమాయ
జగదాత్మనే
జగద్యోనయే
జగదంతాయ
అనంతకాయ
విపాప్మనే
నిష్కళంకాయ
మహతే 320
మహదహంకృతయే
ఖఃయే, వాయవే
పృథివ్యై, అద్భ్యో
వహ్నాయే, దిక్పాలాయ
క్షేత్రజ్ఞాయ
క్షేత్రపాలాయ
పల్వలీకృతసాగరాయ330
హిరణ్మయాయ
పురాణాయ
ఖేచరాయ
భూచరాయ
మనవే
హిరణ్యగర్భాయ
సూత్రాత్మనే
రాజరాజాయ

ఓం విశాంపతయే నమః
వేదాంతవేద్యాయ 340
ఉద్గీథాయ
వేదవేదాంగపారగాయ
ప్రతిగ్రామస్థితాయ
సాధ్యాయ
స్ఫూర్తిదాత్రే
గుణాకరాయ
నక్షత్రమాలినే
భూతాత్మనే
సురభయే
కల్పపాదపాయ 350
చింతామణయే
గుణనిధయే
ప్రజాపతయే
అనుత్తమాయ
పుణ్యశ్లోకాయ
పురారాతయే
జ్యోతిష్మతే
శార్వరీపతయే
కిలికిల్యా రవత్రస్తభూత ప్రేతపిశాచకాయ
ఋణత్రయహరాయ360
సూక్ష్మాయ, స్థూలాయ
సర్వగతయే, పుంసే
అపస్మారహరాయ
స్మర్త్రే, శ్రుతయే
గాధాయ, స్మృతయే

ఓం మనవే నమః 370
స్వర్గద్వారాయ
ప్రజాద్వారాయ
మోక్షద్వారాయ
కపీశ్వరాయ
నాదరూపాయ
పరబ్రహ్మణే
బ్రహ్మబ్రహ్మణే
పురాతనాయ
ఏకస్మై (కాయ)
నైకస్మై (కాయ) 380
జనాయ, శుక్లాయ
స్వయంజ్యోతిషే
అనాకులాయ
జ్యోతిర్జ్యోతిషే
అనాథయే
సాత్త్వికాయ
రాజసాయ
తమోహర్త్రే
నిరాలంబాయ 390
నిరాకారాయ
గుణాకరాయ
గుణాశ్రయాయ
గుణమయాయ
బృహత్కాయాయ
బృహద్యశసే

ఓం బృహద్ధనవే నమః
బృహత్పాదాయ
బృహన్మూర్ధ్నే
బృహత్స్వనాయ 400
బృహత్కర్ణాయ
బృహన్నాసాయ
బృహన్నేత్రాయ
బృహద్గళాయ
బృహద్యత్నాయ
బృహచ్చేష్టాయ
బృహత్పుచ్ఛాయ
బృహత్కరాయ
బృహద్గతయే
బృహత్సేవ్యాయ 410
బృహల్లోక ఫలప్రదాయ
బృహచ్ఛక్తయే
బృహద్వాంఛాఫలదాయ
బృహదీశ్వరాయ
బృహల్లోకనుతాయ
ద్రష్టాయ, విద్యాదాత్రే
జగద్గురవే
దేవాచార్యాయ
సత్యవాదినే 420
బ్రహ్మవాదినే
కళాధరాయ
సప్తపాతాళగామినే
మలయాచలసంశ్రయాయ

ఓం ఉత్తరాశాస్థితాయనమః
శ్రీదాయ
దివ్యౌషధవశాయ
ఖగాయ
శాఖామృగాయ
కపీంద్రాయ 430
పురాణాయ
శ్రుతిసంచరాయ
చతురాయ
బ్రాహ్మణాయ
యోగినే
యోగగమ్యాయ
పరాత్పరాయ
అనాదినిధనాయ
వ్యాసాయ
వైకుంఠాయ 440
పృథివీపతయే
పరాజితాయ
జితారాతయే
సదానందయే
ఈశిత్రే, గోపాలాయ
గోపతయే, గోప్త్రే
కలయే
కాలాయ 450
పరాత్పరాయ
మనోవేగినే

ఓం సదాయోగినే నమః
సంసారభయనాశనాయ
తత్త్వదాత్రే, తత్త్వజ్ఞాయ
తత్త్వాయ
తత్త్వప్రకాశాయ
శుద్ధాయ, బుద్ధాయ 460
నిత్యముక్తాయ
యుక్తాకారాయ
జయప్రదాయ
ప్రళయాయ
అమితమాయాయ
మాయాతీతాయ
విమత్సరాయ
మాయానిర్జితరక్షసే
మాయానిర్మితవిష్టపాయ
మాయాశ్రయాయ 470
నిర్లేపాయ
మాయానిర్వంచకాయ
సుఖాయ, సుఖినే
సుఖప్రదాయ
నాగాయ
మహేశకృతసంస్తవాయ
మహేశ్వరాయ
సత్యసంధాయ
శరభాయ 480
కలిపావనాయ
రసాయ, రసజ్ఞాయ

ఓం సమ్మానాయ నమః
తపశ్చక్షుషే
భైరవాయ
ఘ్రాణాయ
గంధాయ
స్పర్శనాయ
స్పర్శాయ 490
అహంకారాయ
మానదాయ
నేతినేతీతిగమ్యాయ
వైకుంఠభజనప్రియాయ
గిరిశాయ
గిరిజాకాంతాయ
దుర్వాసయే
కవయే, అంగీరసే
భృగవే 500
వశిష్ఠాయ, చ్యవనాయ
తుంబురవే, నారదాయ
అమలాయ
విశ్వక్షేత్రాయ
విశ్వబీజాయ
విశ్వనేత్రాయ
విశ్వపాయ
యాజకాయ 510
యజమానాయ
పావకాయ
పితృభ్యో, శ్రద్ధాయ

ఓం బుద్ధియే నమః
క్షమాయ
తంద్రాయ
మంత్రాయ
మంత్రయుతాయ
స్వరాయ 520
రాజేంద్రాయ
భూపతయే
కంఠమాలినే
సంసారసారథయే
నిత్యాయ
సంపూర్ణకామాయ
భక్తకామధుహే
ఉత్తమాయ, గణపాయ
కీశపాయ 530
భ్రాత్రే
పిత్రే, మాత్రే
మారుతయే
సహస్రశీర్ష్ణే
పురుషాయ
సహస్రాక్షాయ
సహస్రపదే, కామజితే
కామదహనాయ 540
కామాయ
కామ్యఫలప్రదాయ
ముద్రాపహారిణే

ఓం రక్షోఘ్నాయ నమః
క్షితిభారహరాయ
బలాయ
నఖదంష్ట్రాయుధాయ
విష్ణుభక్తాయ
అభయవరప్రదాయ
దర్పఘ్నే 550
దర్పదాయ, దృప్తాయ
శతమూర్తయే
అమూర్తిమతే
మహానిధయే
మహాభోగినే
మహాభాగాయ
మహార్థదాయ
మహాకారాయ
మహాయోగినే 560
మహాతేజసే
మహాద్యుతయే
మహాకర్మణే
మహానాదాయ
మహామంత్రాయ
మహామతయే
మహాశయాయ
మహోదారాయ
మహాదేవాత్మకాయ
విభవే 570

ఓం రుద్రకర్మణే నమః
క్రూరకర్మణే
రత్ననాభాయ
కృతాగమాయ
అంభోధిలంఘనాయ
సింహాయ, నిత్యాయ
ధర్మాయ, ప్రమోదనాయ
జితామిత్రాయ 580
జయాయ
సామాయ, విజయాయ
వాయువాహనాయ
జీవదాత్రే, సహస్రాంశవే
ముకుందాయ
భూరిదక్షిణాయ
సిద్ధార్థాయ
సిద్ధిదాయ 590
సిద్ధసంకల్పాయ
సిద్ధిహేతుకే
సప్తపాతాళభరణాయ
సప్తర్షిగణవందితే
సప్తాబ్ధిలంఘనాయ
వీరాయ
సప్తద్వీపోరుమండలాయ
సప్తాంగరాజ్యసుఖదాయ
సప్తమాతృనిషేవితాయ
సప్తలోకైకమకుటాయ600

ఓం సప్తహోత్రే నమః
సప్తస్వరాశ్రయాయ
సప్తచ్ఛందోనిధయే
సప్తచందసే
సప్తజనాశ్రయాయ
సప్తసామోపగీతాయ
సప్తపాతాళసంశ్రయాయ
మేధావినే, కీర్తిదాయ
శోకహారిణే 610
దౌర్భాగ్యనాశనాయ
సర్వవశ్యకరాయ
భర్గాయ
దోషఘ్నాయ
పుత్రపౌత్రదాయ
ప్రతివాదిముఖస్తంభాయ
దుష్టచిత్తప్రసాదనాయ
పరాభిచారశమనాయ
దుఃఖఘ్నాయ
బంధమోక్షనాయ 620
నవద్వారపురాధారాయ
నవద్వారనికేతనాయ
నరనారాయణస్తుత్యాయ
నరనాథాయ
మహేశ్వరాయ
మేఖలినే, కవచినే
ఖడ్గినే, భ్రాజిష్ణవే

ఓం విష్ణుసారథయేనమః 630
బహుయోజనవిస్తీర్ణ పుచ్ఛాయ
పుచ్ఛహతాసురాయ
దుష్టగ్రహనిహంత్రే
పిశాచగ్రహ ఘాతుకాయ
బాలగ్రహవినాశినే
ధర్మాయ, నేత్రే
కృపాకరాయ
ఉగ్రకృత్యాయ
ఉగ్రవేగాయ 640
ఉగ్రనేత్రాయ, శతక్రతవే
శతమన్యవే, స్తుతాయ
స్తుత్యాయ, స్తుతయే
స్తోత్రే, మహాబలాయ
సమగ్రగుణశాలినే
అవ్యగ్రాయ 650
రక్షోవినాశకాయ
రక్షోఘ్నహస్తాయ
బ్రహ్మేశాయ
శ్రీధరాయ
భక్తవత్సలాయ
మేఘనాదాయ
మేఘరూపాయ
మేఘవృష్టినివారకాయ
మేఘజీవనహేతవే
మేఘశ్యామాయ 660

ఓం పరాత్మకాయనమః
సమీరతనయాయ
బోద్ధ్రే
తత్వవిద్యావిశారదాయ
అమోఘాయ
అమోఘవృద్ధయే
ఇష్టదాయ,
అనిష్టనాశకాయ
అర్థాయ
అనర్థాపహారిణే 670
సమర్థాయ
రామసేవకాయ
అర్థినే, ధన్యాయ
అసురారాతయే
పుండరీకాక్షాయ
ఆత్మభువే
సంకర్షణాయ
విశుద్ధాత్మనే
విద్యారాశయే 680
సురేశ్వరాయ
అచలోద్ధారకాయ
నిత్యాయ, సేతుకృతే
రామసారథయే
ఆనందాయ
పరమానందాయ
మత్స్యాయ

ఓం కూర్మాయ నమః
నిధయే 690
శమాయ, వరాహాయ
నారసింహాయ
వామనాయ
జమదగ్నిజాయ
రామాయ, కృష్ణాయ
శివాయ, బుద్ధాయ
కల్కినే 700
రామాశ్రయాయ
హరాయ
నందినే, భృంగినే
చండినే, గణేశాయ
గణసేవితాయ
కర్మాధ్యక్షాయ
సురాధ్యక్షాయ
విశ్రమాయ 710
జగతాంపతయే
జగన్నాథాయ
కపిశ్రేష్ఠాయ
సర్వావాసాయ
సదాశ్రయాయ
సుగ్రీవాదిస్తుతాయ
శాంతాయ, సర్వకర్మణే
ప్లవంగమాయ
నఖదారితరక్షసే 720

ఓం నఖాయుధవిశారదాయ నమః
కుశలాయ, సుధనాయ
శేషాయ, వాసుకయే
తక్షకాయ
సర్వాయ
స్వర్ణపర్ణాయ,
బలాఢ్యాయ
రామపూజ్యాయ 730
అఘనాశనాయ
కైవల్యదీపాయ
కైవల్యాయ, గరుడాయ
పన్నగాయ, గురవే
కిల్యారావహతారాతి
గర్వాయ
పర్వతభేదనాయ
వజ్రాంగాయ
వజ్రవేగాయ 740
భక్తాయ
వజ్రనివారకాయ
నఖాయుధాయ
మణిగ్రీవాయ
జ్వాలామాలినే
భాస్కరాయ
ప్రౌఢప్రతాపాయ
తపనాయ
భక్తతాపనివారకాయ

ఓం శరణాయనమః750
జీవనాయ, భోక్త్రే
నానాచేష్టాయ
అచంచలాయ
సుస్వస్థాయ
అస్వాస్యఘ్నే
దుఃఖశమనాయ
పవనాత్మజాయ
పావనాయ
పవనాయ 760
కాంతాయ
భక్తాఘస్సహనాయ
బలాయ
మేఘనాధరిపవే
మేఘనాదసంహృతరాక్షసాయ
క్షరాయ, అక్షరాయ
వానరేశాయ
వినీతాత్మనే
సతాంగతయే 770
శ్రీకంఠాయ
శితికంఠాయ
సహాయాయ
సహనాయకాయ
అస్థూలాయ, అణవే
భర్గాయ, దేవాయ
సంసృతినాశనాయ
అధ్యాత్మవిద్యాసారాయ780
ఓం అధ్యాత్మకుశలాయనమః
సుధియే, అకల్మషాయ
సత్యహేతవే
సత్యగాయ
సత్యగోచరాయ
సత్యగర్భాయ
సత్యరూపాయ
సత్యాయ
సత్యపరాక్రమాయ 790
అంజనాప్రాణలింగాయ
వాయువంశోద్భవాయ
సుధీయే
భద్రరూపాయ
రుద్రరూపాయ
సురూపాయ
చిత్రరూపధృతే
మైనాకవందితాయ
సూక్ష్మదర్శనాయ
విజయాయ 800
జయాయ
క్రాంతదిఙ్మండలాయ
రుద్రాయ
ప్రకటీకృతవిక్రమాయ
కంబుకంఠాయ
ప్రసన్నాత్మనే
హ్రస్వనాసాయ
ఓం వృకోదరాయ నమః
లంబోష్ఠాయ
కుండలినే 810
చిత్రమాలినే
యోగవిదాంవరాయ
విపశ్చితే, కవయే
ఆనందవిగ్రహాయ
అనన్యశాసనాయ
ఫల్గునీసూనవే
అవ్యగ్రాయ,
యోగాత్మనే
యోగతత్పరాయ 820
యోగవేద్యాయ
యోగకర్త్రే
యోగయోనయే
దిగంబరాయ
అకారాదిక్షకారాంత
వర్ణనిర్మిత విగ్రహాయ
ఉలూఖిలముఖాయ
సింహాయ, సంస్తుతాయ
పరమేశ్వరాయ
శ్లిష్టజంఘాయ 830
శ్లిష్టజానవే, శ్లిష్టపాణయే
శిఖాధరాయ, సుశర్మణే
అమితశర్మణే
నారాయణపరాయణాయ
జిష్ణవే, భవిష్ణవే
రోచిష్ణవే, గ్రసిష్ణవే 840

ఓం స్థాణవే నమః
హరయే. రుద్రానుకృతే
వృక్షకంపనాయ
భూమికంపనాయ
గుణప్రవాహాయ
సూత్రాత్మనే
వీతరాగాయ
స్తుతిప్రియాయ
నాగకన్యాభయధ్వంసినే 850
రుక్మవర్ణాయ
కపాలభృతే
అనాకులాయ
భవోపాయాయ
అనపాయాయ
వేదపారగాయ
అక్షరాయ. పురుషాయ
లోకనాథాయః
రక్షఃప్రభవే 860
దృఢాయ
అష్టాంగయోగఫలభుజే
సత్యసంధాయ
పురుష్టుతాయ
స్మశానస్థాననిలయాయ
ప్రేతవిద్రావణక్షమాయ
పంచాక్షరపరాయ
పంచమాతృకాయ

ఓం రంజనధ్వజాయనమః
యోగినీబృంద వంద్యాయ870
శతృఘ్నాయ
అనంతవిక్రమాయ
బ్రహ్మచారిణే
ఇంద్రియరిపవే
ధృతదండాయ
దశాత్మకాయ
అప్రపంచాయ
సదాచారాయ
శూరసేనవిదారకాయ
వృద్ధాయ 880
ప్రమోదాయ
ఆనందాయ
సప్తజిహ్వాపతయే
ధరాయ
నవద్వారపురాధారాయ
ప్రత్యగ్రాయ
సామగాయకాయ
షట్చక్రధామ్నే
స్వర్లోకాయ
భయహృతే 890
మానదాయ
అమదాయ
సర్వవశ్యకరాయ
శక్తయే

ఓం నేత్రే నమః
అనంతమంగళాయ
అష్టమూర్తిధరాయ
నేత్రే
విరూపాయ
సర్వసుందరాయ 900
ధూమకేతవే
మహాకేతవే
సత్యకేతవే
మహారథాయ
నందిప్రియాయ
స్వతంత్రాయ
మేఖలినే
సమరప్రియాయ
లోహాంగాయ
సర్వవిదే 910
ధన్వినే
షట్కలాయ
శర్వాయ
ఈశ్వరాయ
ఫలభుజే
ఫలహస్తాయ
సర్వకర్మఫలప్రదాయ
ధర్మాధ్యక్షాయ
ధర్మఫలాయ
ధర్మాయ 920

ఓం ధర్మప్రదాయ నమః
అర్థదాయ
పంచవిశంతితత్త్వజ్ఞాయ
తారకబ్రహ్మతత్పరాయ
త్రిమార్గగతయే
భీమాయ
సర్వదుఃఖనిబర్హణాయ
ఊర్జస్వతే
నిర్గళాయ
శూలినే 930
మాలినే, గర్భాయ
నిశాచరాయ
రక్తాంబరధరాయ
రక్తాయ
రక్తమాలావిభూషణాయ
వనమాలినే
శుభాంగాయ
శ్వేతాయ
శ్వేతాంబరాయ 940
యువాయ
జయాయ
జయపరీవారాయ
సహస్రవదనాయ
కవయే
శాకినీఢాకినీయక్షరక్షో
భూతౌఘభంజనాయ

ఓం సద్యోజాతాయనమః
కామగతయే
జ్ఞానమూర్తయే
యశస్కరాయ 950
శంభుతేజసే
సార్వభౌమాయ
విష్ణుభక్తాయ
ప్లవంగమాయ
చతుర్నవతిమంత్రజ్ఞాయ
పౌలస్త్యబలదర్పఘ్నే
సర్వలక్ష్మీప్రదాయ
శ్రీమతే
అంగద ప్రియాయ
ఈడితాయ 960
స్మృత్యై, బీజాయ
సురేశానాయ
సంసారభయనాశనాయ
ఉత్తమాయ
శ్రీపరీవారాయ
శ్రీ భూదుర్గాయై
కామదృశే
సదాగతయే
మాతరిశ్వనే 970
రామపాదాబ్జషట్పదాయ
నీలప్రియాయ
నీలవర్ణాయ

ఓం నీలవర్ణప్రియాయనమః
సుహృదే
రామదూతాయ
లోకబంధవే
అంతరాత్మనే
మనోరమాయ
శ్రీమద్రామధ్యానకృతే980
వీరాయ
సదాకింపురుషస్తుతాయ
రామకార్యాంతరంగాయ
శుద్ధయే, గతయే
అనామయాయ
పుణ్యశ్లోకాయ
పరానందాయ
పరేశాయ
ప్రియసారథయే 990
లోకస్వామినే
ముక్తిదాత్రే
సర్వకారణకారణాయ
మహాబలాయ
మహావీరాయ
పారావారగతయే, గురవే
సమస్తలోకసాక్షిణే
సమస్త సురవందితాయ
సీతాసమేత శ్రీరామపాద
సేవాధురంధరాయ1000

**శ్రీ ఆంజనేయ సహస్రనామావళిః సమాప్తమ్**